WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 183 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 26 జూన్ 2025 | వెల : 2-00



- చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ
- మంచి రోజులే కాదు, చీకటి రోజులు కూడా గుర్తు పెట్టుకోవాలి
- మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలి
- ఆడబిడ్డలకు పెళ్ళిళ్ళు చేయాలంటే ఐదారు తరాలు చూస్తారు
- రాజకీయ నాయకుడిని ఎంపిక చేసేటప్పుడు ఎందుకు పాటించరు?

## ఆ రెండు అరాచకాలు దేశ ప్రజలకు
# కేస్ స్టడీస్

**స్వర్ణసాగరం అమరావతి**

1975, జూన్ 25 భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజుని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో నిర్వహించిన సంవిధాన్ హత్య దివాస్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని అనేక విషయాలపై ప్రసంగించారు. నేటితో భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు అని చెప్పిన చంద్రబాబు, ఎమర్జెన్సీని ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మంచి రోజులే కాదు, చీకటి రోజులు కూడా గుర్తు పెట్టుకోవాలి .. మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలని చంద్రబాబు అన్నారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి దేశంలోని సామాన్య ప్రజల్ని హింసించారని చంద్రబాబు అన్నారు. అలహాబాద్ హై కోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదు అని చెప్పిందన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు, ఎమర్జెన్సీ తరహాలోనే ఏపీలో గత ప్రభుత్వ పాలన జరిగిందన్నారు. దీంతో పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని బాబు చెప్పారు. ఆడబిడ్డలకు పెళ్ళిళ్ళు చేయాలంటే ఐదారు తరాలు చూస్తారు. రాజకీయ నాయకుడిని ఎంపిక చేసేటప్పుడు ఎందుకు పాటించరు? అని చంద్రబాబు ప్రశ్నించారు. పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఓ కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో జగన్ ఓ కేస్ స్టడీ అని చంద్రబాబు చెప్పారు చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతా రనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. దాడులు, విధ్వంసం, విద్వేషంతో సాగుతున్న పాలనను అంతమొందిం చేందుకే నేను-పవన్ కళ్యాణ్ చేతులు కలిపామని, విధ్వంసం నుంచి పునర్నిర్మాణందిశగా వేసిన తొలి డుగుకు ప్రధాని మోదీ సహకరించారని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అంబేద్కర్ అందించిన పదునైన ఆయుధం ఓటు హక్కు అని తెలిపిన చంద్రబాబు, మంచి రోజులతో పాటు చీకటి రోజుల్నీ గుర్తుపెట్టుకుంటేనే మంచి-చెడును బేరీజు వేయగలమన్నారు. మంచి చెడుల వ్యత్యాసంపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు సంవిధాన్ హత్య దివాస్ కార్యక్రమానికి మోదీ శ్రీకారం చుట్టారని చెప్పారు. దేశ చరిత్రలో అతిపెద్ద చీకటి రోజు జూన్ 25 ఎమర్జెన్సీ విధించిన రోజు అని చెప్పిన బాబు, నాడు ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాశారన్నారు. రాజ్యాంగ మూలలను మర్చిపోకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూలదోస్తే, తిరిగి గద్దెనెక్కటం ప్రజాస్వామ్య విజయం అని చంద్రబాబు స్పష్టం చేశారు.



## ఇక ఏడాదికి రెండుసార్లు పదో తరగతి పరీక్షలు

- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఏడాది నుంచి రెండుసార్లు పది పరీక్షలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్
- రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది



## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'.. కేంద్ర క్యాబినెట్

- శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ ఆమోదం
- పుణె మెట్రో రైలు విస్తరణకు ఆమోదం



## ఖర్గే చురకలు.. శశిథరూర్ కౌంటర్!

- నాకు ఇంగ్లీష్ చదవడం అంత బాగా రాదు
- కానీ, శశిథరూర్ భాష చాలా బాగుంటుంది.
- భారత సైన్యానికి మద్దతుగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి

# తల్లికి గౌరవమూ ఇస్తాం

- 5న తల్లిదండ్రులు, విద్యార్థులు,
- టీచర్లతో విస్తృత భేటీ: లోకేశ్
- మహిళల ఆశీర్వాదంతోనే గద్దెనెక్కాం
- కూటమి గెలుపు ప్రజల విజయం..
- వారి విశ్వాసం వమ్ముకానివ్వను
- బ్రాహ్మణితోపాటు నేనూ ఇంటి పనులు చేస్తా
- చంద్రబాబు ప్రతి విజయం వెనుక నా తల్లి
- మచిలీపట్నం సభలో లోకేశ్ స్పష్టీకరణ



**స్వర్ణసాగరం మచిలీపట్నం టౌన్**

ప్రభుత్వం మహిళలకు 'తల్లికి వందనం' ఇచ్చి ఊరుకోవడం లేదని, వారిని అన్ని విధాలా గౌరవిస్తుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి లోకేశ్ అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి బందరు వచ్చిన ఆయన.. మూడు స్తంభాల సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. 'తల్లికి వందనం' లబ్ధిదారులు, బడికి వెళ్లే పిల్లల భవిష్యత్‌కు బాసటగా నిలుస్తామన్నారు. వచ్చే నెల 5వ తేదీన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని.. తల్లిదండ్రులు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత రీతిలో గౌరవం ఇస్తుందన్నారు. వారి ఆశీర్వాదంతోనే కూటమి గద్దె నెక్కిందని చెప్పారు. తన భార్య బ్రాహ్మణితో కలిసి తానూ కొన్ని ఇంటి పనులు చేస్తానన్నారు. సీఎం చంద్రబాబు విజయం వెనుక తన తల్లి భువనేశ్వరి ఉందని తెలిపారు. మహిళలకు తెలుగుదేశం ప్రభుత్వం ఆవిర్భావం నుంచీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు ఊహించని విధంగా 94 శాతం సీట్లు ఇచ్చి గెలిపించారని, ఈ విజయం రాజకీయ పార్టీల నాయకులది కాదని, ప్రజావిజయమని స్పష్టంచేశారు. ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయబోమన్నారు. ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు వేశామని, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు 23 కేసులు పెట్టారని.. చంద్రబాబును అకారణంగా 54 రోజులు జైలులో ఉంచారని, రవీంద్రను 53 రోజులు పెట్టారని గుర్తుచేశారు.

**జాహ్నవికి లోకేశ్ అభినందన**

అమెరికా ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ చేపట్టిన టైటాన్ స్పేష్ మిషన్‌కు ఆస్ట్రోనాట్ క్యాండిడేట్‌గా ఎంపికైన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన దంగేటి జాహ్నవిని మంత్రి లోకేశ్ అభినందించారు. బుధవారం సాయంత్రం జాహ్నవి ఉండవల్లి నివాసంలో ఆయన్ను కలిశారు.



## 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది

- గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది
- హోంమంత్రి వంగలపూడి అనిత
- ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నాం
- పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా

**స్వర్ణసాగరం అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ మూకలు ఇంకోసారి రప్పా రప్పా అంటే ప్రజలు ఎదురు తిరిగి కొడతారని హెచ్చరించారు. జగన్ అతని బ్యాచ్ ఆటలు ఇకపై సాగవని వార్నింగ్ ఇచ్చారు. బుధవారం ఏపీ సచివాలయంలో హోం మంత్రి అనిత - మిగతా 3లో

# రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో

- క్యూఆర్ కోడ్‌తో ఇక ఇంటింటికీ బాబు మోసాలు..
- ప్రారంభించిన వైఎస్ జగన్
- రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సం అవుతోంది
- ఇంత తక్కువ వ్యవధిలో ఒక ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ స్థాయిలో గతంలో ఏనాడూ లేదు
- అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోంది



**స్వర్ణసాగరం గుంటూరు**

వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల టైంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు. అమలు చేయకపోవడా న్ని ప్రజల్లో ఎండగడుతూ.. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' పేరుతో ఐదువారాల పాటు బృహత్తర కార్యక్రమం జరపాలని ఆయన నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇంటింటికీ దాన్ని చేర్చేలా కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సం అవుతోంది. ఇంత తక్కువ వ్యవధిలో ఒక - మిగతా 3లో

# ఖర్గే చురకలు.. శశిథరూర్ కౌంటర్!

కాం(గెస్ అధిష్టానంతో సీనియర్ నేత శశిథరూర్‌కు ఉన్న విభేదాలు ఇవాళ మరోసారి అధికారికంగా బయటపడ్డాయి. శశిథరూర్‌ను ఉద్దేశించి కాం(గెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేయగా.. కాసేపటికే థరూర్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నాకు ఇంగ్లీష్ చదవడం అంత బాగా రాదు. కానీ, శశిథరూర్ భాష చాలా బాగుంటుంది. అందుకే ఆయన ఇంకా కాం(గెస్ వర్కింగ్ కమిటీలో ఉన్నారు. మేము మాకు వచ్చిన భాషలో "దేశమే ముందు(మా తొలి (ప్రాధాన్యం) అంటాం". భారత సైన్యానికి మద్దతుగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ కోసం ఐక్యంగా నిలబడ్డాం. కానీ కొంతమంది "మోదీనే ముందు.. ఆ తర్వాతే దేశం అంటారు. అలాంటప్పుడు మేమేం చేయాలి?" అని నవ్వుతూ అన్నారాయన. మోదీని (ప్రశంసించినందుకు థరూర్‌పై చర్యలు ఉంటాయా? అని ఎదురైన (ప్రశ్నకు.. ఆ వ్యాఖ్యలకు పార్టీ దూరంగా ఉంటుందని, చర్యలు తీసుకునే ఉద్దేశమేదీ లేదని అన్నారు. అదే సమయంలో పార్టీ ఐక్యతే అధిష్టానానికి ముఖ్యం అని ఖర్గే పేర్కొన్నారు. మరోవైపు.. ఖర్గే ఈ వ్యాఖ్యలు చేసిన కాసేపటికే తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తన ట్విటర్‌లో ఓ పోస్ట్ ఉంచారు. "ఎగరడానికి ఎవరి అనుమతి అక్కర్లేదు. రెక్కలు నీవి.. ఆకాశం ఎవరి సొంతం కాదు" అంటూ ఓ పోస్ట్‌ను ఉంచారాయన. దీంతో ఇది ఖర్గేకు సెటైరే అంటూ ఆయన కామెంట్ సెక్షన్‌లో చర్చ నడుస్తోంది. 2020 %-+%-23 లేఖ దగ్గరి నుంచి శశిథరూర్‌కు, అధిష్టానం మధ్య గ్యాప్ మొదలైంది. థరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు 'కాం(గెస్‌లో అంతర్గత (ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం' కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది సోనియా గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా(మరీ ముఖ్యంగా అప్పటి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ..) తిరుగుబాటు లాగా భావించారంతా. ఆపై 2022లో



కాం(గెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో ఇది మరోసారి బయటపడింది. శశిథరూర్ మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఖర్గే గెలిచినా, థరూర్‌కు 1,000కి పైగా ఓట్లు వచ్చాయి. అయితే పార్టీలో అంతర్గతంగా థరూర్‌కు మద్దతు ఉన్నట్లు ఈ ఎన్నిక సూచించింది. 2023-24.. శశిథరూర్ ఈ మధ్యకాలంలో తరచూ పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడారు. మరీ ముఖ్యంగా విదేశాంగ విధానాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాం(గెస్‌లో కలకలం రేపాయి. కొన్ని సందర్భాల్లో ఆయన (ప్రధానమం(త్రి మోదీని (ప్రశంసించడం పార్టీ నేతల్లో అసంతృప్తికి దారి తీసింది. అదే సమయంలో థరూర్ అభి(ప్రాయాల ఆధారంగానే కాం?(గెస్‌పైకి బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. 2025.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కాం(గెస్‌కే షాకిస్తూ ఆ పార్టీ ఎంపీ శశిథరూర్‌ను అఖిలపక్ష బృందంలో ఎంపిక చేసింది బీజేపీ. పలు దేశాల సమావేశాల్లో థరూర్ మోదీ నాయకత్వంపై (ప్రశ్నలు గుప్పించారు. ఇది ఆయన కొందరు కాం(గెస్ నేతలతో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదానికి కారణమైంది. విదేశాల నుంచి తిరిగి వచ్చాక పార్టీ అధిష్టానంతో విభేదాలున్నాయని అంగీకరిస్తూనే.. అవి నాలుగు గోడల మధ్య చర్చించుకునే విషయమని కేరళలో స్పష్టం చేశారు. ఆపై ది హిందూ కోసం ఆయన రాసిన ఓ కథనం.. (ప్రధాని మోదీ శక్తి, చురుకుదనం భారతదేశానికి (ప్రధాన ఆస్తి అంటూ చేసిన వ్యాఖ్యలు కాం(గెస్‌కు మరింత ఆగ్రహం తెప్పించాయి. అయితే ఇవేవీ తాను బీజేపీలో చేరతాననే సంకేతాలు మాత్రం కాదని శశిథరూర్ తాజాగా స్పష్టత ఇచ్చారు.

## ఇక ఏడాదికి రెండుసార్లు పదో తరగతి పరీక్షలు



ఢిల్లీ: విద్యా వ్యవస్థలో కీలక మార్పులు చేసేందుకు కేం(ద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ (ఎన్ఈపీ) భాగంగా సెం(ట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఏడాది నుంచి రెండుసార్లు పది పరీక్షలు నిర్వహించేందుకు (గీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఏడాదిలో రెండుసార్లు పదో తరగతి పరీక్షల నిర్వహణకు బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు నిర్ణయంతో సీబీఎస్ఈ విధానంలో 10వ తరగతి చదివే విద్యార్థులు వచ్చే ఏడాది అంటే 2026 నుంచి బోర్డు పరీక్షలను ఏడాదిలో రెండుసార్లు రాయాల్సి ఉంటుంది. ఇందులో తొలి దఫా పరీక్షలు ఫి(బవరిలో రెండో విడత పరీక్షలు మేలో జరుగుతాయని సీబీఎస్ఈ కం(ట్రోలర్ సన్యాం భరద్వాజ్ తెలిపారు. దీనికి అనుగుణంగా తొలి విడత పదో తరగతి పరీక్షలను బోర్డు తప్పనిసరి చేసింది. రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది. రెండు విడతల్లో మంచి స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. రెండు దశలకు సంబంధించిన ఫలితాలు వరుసగా ఏ(ప్రిల్, జూన్‌లో (ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. సీబీఎస్ఈ (%జదీూజు%) తాజాగా తీసుకున్న నిర్ణయం (ప్రకారం, విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్, సోషల్ సైన్స్, లాంగ్వేజ్ సబ్జెక్ట్సలలో ఏదైనా మూడు విభాగాలలో తక్కువ మార్కులు వచ్చినా, వారు మళ్లీ పరీక్ష రాసుకునే అవకాశం కల్పించారు. తద్వారా విద్యార్థులకు ఒత్తిడి తగ్గించి, వారి అసలు సామర్థ్యాన్ని మెరుగ్గా చూపించేందుకు సహాయ పడనుట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'.. కేంద్ర క్యాబినెట్



**ఇంటర్నెట్ డెస్క్:** (ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మం(త్రివర్గం పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎమర్జెన్సీ బాధితులకు నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన క్యాబినెట్.. అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించింది. శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి (ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ చేసిన మరో తీర్మానానికి ఆమోదం తెలిపిన మం(త్రివర్గం పుణె, ఆ(గ్రాలలో పలు (ప్రాజెక్టులకు (గీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంటర్నేషనల్ పొటాటో సెంటర్‌లో భాగంగా రూ.111.5 కోట్లతో దక్షిణాసియా (ప్రాంతీయ పరిశోధనా కేంద్రాన్ని ఆగ్రాలో ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పుణె మెట్రో రైలు విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,626 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు (గీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఝార?ండ్‌లోని ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి (ఝరియా మాస్టర్ ప్లాన్) రూ.5,940 కోట్లు కేటాయించింది. నిర్వాసిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం కోసం నైపుణ్య శిక్షణ, స్థిరమైన జీవనోపాధి మార్గాలు చూపడం వంటివి ఇందులో ఉన్నాయి. శుభాంశు శుక్లాతో కూడిన వ్యోమగాముల బృందం విజయవంతంగా అంతరిక్షంలోకి (ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ చేసిన తీర్మానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 140కోట్ల భారతీయుల ఆశయాలను ఆయన మోసుకెళ్లారని, ఈ సందర్భంగా శు భాంశుతోపాటు ఇతర వ్యోమగాములకు అభినందనలు తెలిపింది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు సంఘీభావంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన క్యాబినెట్.. వారి త్యాగాలను గౌరవించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఈ ఏడాదితో సంవిధాన్ హత్యా దివాస్‌కు 50ఏళ్లు పూర్తైందని పేర్కొంది.

## ప్రభుత్వం నియంతగా మారితే.. ప్రజలే దాన్ని పడగొడతారు: అమిత్ షా



దిల్లీ: కాం(గెస్ పార్టీపై కేం(ద్ర హోంమం(త్రి అమిత్‌షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాం(గెస్ హయాంలో మాజీ (ప్రధాని ఇందిరాగాంధీ పకటించిన అత్యవసర పరిస్థితి జాతీయ అవసరం కాదని.. కాం(గెస్ (ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి అది (ప్రతీక అని అమిత్ షా ఆరోపించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడానికి మా(త్రమే అప్పటి (ప్రధాని ఇందిరాగాంధీ 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారన్నారు. ఆ సమయంలో దేశంలో ప(త్రికా స్వేచ్ఛను హరించివేశారని, న్యాయవ్యవస్థ చేతులు కట్టేశారని, సామాజిక కార్యకర్తలను జైళ్లలో బంధించారని షా పేర్కొన్నారు. దీంతో (ప్రజలు (ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారని తెలిపారు. (ప్రభుత్వం నియంతలా మారినప్పుడు, దానిని పడగొట్టే శక్తి (ప్రజలకు ఉంటుందని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తోందని షా అన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో దేశంలోని (ప్రజలు ఎన్నో హింసలు, బాధలు ఎదుర్కొన్నారని అమిత్ షా అన్నారు. అప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నేటితరానికి తెలియజేయడానికి భాజపా (ప్రభుత్వం జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో (ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, (ప్రజాస్వామ్య రక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. తద్వారా కాం(గెస్ వంటి నియంతృత్వ శక్తులు మళ్లీ అటువంటి భయానక సంఘటనలను పునరావృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు. సరిగ్గా 50 ఏళ్ల (క్రితం 1975 జూన్ 25న ఇందిరాగాంధీ (ప్రభుత్వ హయాంలో దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారు. అంతర్గత కారణాల వల్ల దేశ భ(ద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రా(ష్ట్రపతి ఫ(క్రుద్దీన్ అలీఅహ్మద్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 కింద ఎమర్జెన్సీ (ప్రకటించారు. ఈ కాలంలో దేశ పౌరులు, ప(త్రికల (ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీ(వ అణచివేతకు గురయ్యాయి. సుమారు 1.5 లక్షల మంది జైలు పాలయ్యారు. 1977, మార్చి 21 వరకు ఇది కొనసాగింది. దీంతో నాటి పరిస్థితులను వ్యతిరేకిస్తూ.. కేంద్ర (ప్రభుత్వం బుధవారం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించనుంది. కేంద్రమం(త్రి అమిత్ షా ఆధ్వర్యంలో దిల్లీలో నేడు '(ప్రజాస్వామ్య యా(త్ర'ను (ప్రారంభించనున్నారు. రాజ్యాంగ విలువలు, (ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ యా(త్రను దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది.

## యురేనియం శుద్ధి చేస్తే.. మళ్లీ ఇరాన్‌పై దాడి : ట్రంప్



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇరాన్ యురేనియం శుద్ధి చేయడానికి దూరంగా ఉండాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ (ట్రంప్ హెచ్చరించారు. టె(హ్రాన్ మరోసారి అణ్వాయుధ కార్య(క్రమం జోలికి వెళితే మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇరాన్ మద్దతున్న సాయుధ ముఠాల ఆర్థిక మూలాలపై ఇ(జ్రాయెల్ దాడులు తీ(వ్రత పెంచిన సమయంలో అమెరికా అధ్యక్షుడి నుంచి ఈ హెచ్చరికలు రావడం గమనార్హం. ఇక ఇ(జ్రాయెల్ వాయుసేన దక్షిణ లెబనాన్‌లోని అల్ సాదిక్ కరెన్సీ ఎక్స్ఛేంజి అధిపతి అబ్దుల్లా బ(క్రిని హతమార్చింది. ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ నుంచి వచ్చే డబ్బును ఈ సంస్థ హెజ్‌బొల్లాకు మళ్లిస్తుంది. మరోవైపు "యుద్ధం ఆగాలని ఇ(జ్రాయెల్ , ఇరాన్ సమానంగా కోరుకున్నాయి. ఇరాన్ అణ్వాయుధ కేం(ద్రాలు, అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఆ తర్వాతే యుద్ధాన్ని ఆపా" అని (ట్రంప్ సోషల్ మీడియాలో పేర్కొన్న సంగతి తెలిసిందే.

**పుతిన్‌కు అలా 'నో' చెప్పా..**

ఇరాన్-ఇ(జ్రాయెల్ యుద్ధంలో కాల్పుల విరమణకు సాయం చేస్తానని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆఫర్ చేసినట్లు అమెరికా అధినేత (ట్రంప్ వెల్లడించారు. అయితే.. తాను ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు చెప్పారు. ఆయన నెదర్లాండ్‌లో (ప్రారంభం కానున్న నాటో సదస్సుకు వెళుతున్న సందర్భంగా 'ఎయిర్‌ఫోర్స్ వన్'లో జర్నలిస్టులకు ఈ విషయాన్ని వివరించారు. "రష్యాతో ఓ ఒప్పందం కుదుర్చుకోవాలనుకొంటున్నాను. ఇటీవల పుతిన్ నాకు ఫోన్ చేసి 'ఇరాన్ యుద్ధంలో సాయం చేయమంటారా..?' అని అడిగారు. ఇరాన్ విషయంలో నాకు సహాయం అవసరం లేదని చెప్పాను. మీ విషయంలోనే నాకు సాయం కావాలి" అని అన్నట్లు (ట్రంప్ తెలిపారు. నాటో సదస్సులో ఉ(క్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని కలిసే అవకాశాలున్నట్లు చెప్పారు. (ప్రస్తుతం అతడు ఎన్నడూ లేనంత ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నట్లు పేర్కొన్నారు. రష్యా-ఉ(క్రెయిన్ మధ్య సంధి కుదిర్చి మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకనున్నట్లు వెల్లడించారు. గత వారం ఆ యుద్ధంలో ఆరు వేల మంది సైనికులు చనిపోయినట్లు (ట్రంప్ పేర్కొన్నారు.

## స్పేస్‌లోకి శుభాంశు శుక్లా.. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము ఏమన్నారంటే



ఢిల్లీ: ఇ(స్రో-నాసా సంయుక్త యాక్సియం-4 మిషన్ కోసం అంతరిక్షంలోకి బయల్దేరిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు రా(ష్ట్ర పతి (ద్రౌపది ముర్ము, (ప్రధాని నరేం(ద్ర మోదీ శుభాకంక్షలు తెలిపారు. శుభాంశు శుక్లా స్పేస్‌లోకి 1.4 బిలియన్ల మంది భారతీయుల శుభాకాంక్షల్ని, నమ్మకాల్ని, ఆకాక్షంల్ని మోసుకెళ్తున్నారని (ప్రధాని మోదీ కొనియాడారు. శుభాంశు శుక్లాతో పాటు మిషన్ కమాండర్ అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన మిషన్ స్పెషలిస్ట్ స్లావోష్ ఉజ్నాన్స్కీ,హంగేరీ మిషన్ స్పెషలిస్ట్ టిబోర్ కాపులకు మోదీ శుభాంక్షలు చెప్పారు. రా(ష్ట్రపతి (ద్రౌపది ముర్ము శుభాంశు శుక్లా అంతరిక్ష (ప్రయాణంపై స్పందించారు. (గ్రూప్ కెప్టెన్‌గా శుభాంశు శుక్లా భారత అంతరిక్ష విభాగంలో సరికొత్త రికార్డులను సృష్టించారు. అంతరిక్షంలోకి ఈ భారతీయుడి (ప్రయాణం పట్ల మొత్తం దేశం ఉత్సాహంగా గర్వంగా ఉంది. శుభాంశు తన ఆక్సియం మిషన్ 4లోని అమెరికా, పోలాండ్, హంగేరీ వ్యోమగాములుతో తమదంతా 'వసుధైవ కుటుంబం (ఒకే కుటుంబం)'గా నిరూపించారని ముర్ము అన్నారు. భారత సంతతికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా. ఆయన ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో (గ్రూప్ కెప్టెన్‌గా సేవలందిస్తున్నారు. (ప్రస్తుతం ఆయన అమెరికా (ప్రైవేట్ అంతరిక్ష సంస్థ యాక్సియమ్ స్పేస్ నిర్వహిస్తున్న %ూఇ%-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేం(ద్రంకి వెళుతున్నారు. ఈ మిషన్ ద్వారా రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టనున్న రెండో భారతీయుడిగా శుభాంశు శుక్లా చరి(త్రలో నిలవనున్నారు.

## అమ్మాయిలు అంత క్రూరంగా మారిపోతున్నారే...

# 11 రాష్ట్రాల పోలీసులకు ముప్పతిప్పలు

**చెన్నై :** ఓ యువకుడిని చెన్నైకు చెందిన ఓ అమ్మాయి "వన్ సైడ్ లవ్" చేసింది. అయితే, ఆమె (ప్రేమను అతడు ఒప్పుకోకపోవడంతో ఆ అమ్మాయి (ప్రతీకారం తీర్చుకోవడానికి భారీ ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా దేశంలోని 11 రా(ష్ట్రాలను కూడా భయపెట్టింది. చివరకు ఆమెను పోలీసులు అరెస్టు చేసి, వివరాలు తెలిపారు.రోబోటిక్స్ చదువుకుని డెలాయిట్ సంస్థలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న రెని జోషిల్డా అనే యువతి డివిజ్ (ప్రభాకర్ అనే యువకుడిని వన్ సైడ్ లవ్ చేసింది. 2025 ఫి(బవరిలో (ప్రభాకర్ మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. దీంతో (ప్రభాకర్‌పై (ప్రతీకారం తీర్చుకోవాలని అతడి పేరుతో అనేక ఫేక్ ఈ-మెయిల్ అకౌంట్లు (క్రియేట్ చేసింది. ఆ ఈ-మెయిల్ ఐడీలతో వివిధ (ప్రాంతాకు ఆమె బాంబు బెదిరింపులు మెసేజ్‌లు పంపింది.(ప్రభాకర్ పేరుతో జోషిల్డా పంపిన ఈ బెదిరింపులు దేశంలోని 11 రా(ష్ట్రాల్లో అలజడి రేపాయి. పబ్లిక్ (ప్రాంతాలను టార్గెట్ చేస్తూ పంపిన ఈ బెదిరింపులకు అనేక పోలీస్ విభాగాలు సంయుక్తంగా స్పందించాయి. బెదిరింపు ఈ-మెయిల్స్ ఎవరు పంపుతున్నారన్న విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. చివరకు అహ్మదాబాద్‌లోని సైబర్ (క్రైం విభాగం జోషిల్డాను గుర్తించి అరెస్టు చేసింది.జోషిల్డా డార్క్ వెబ్ ద్వారా ఈ బెదిరింపు ఈ-మెయిల్స్‌ను పంపింది. దీంతో తనను ఎవరూ గుర్తుపట్టరని అనుకుంది. ఆ సమయంలో ఆమె చేసిన ఓ చిన్న తప్పిదంతో పోలీసులకు దొరికిపోయింది. చెన్నైలోని ఆమె లొకేషన్‌ను పోలీసులు (ట్రేస్ చేసి



పట్టుకున్నారు. పోలీసులు ఆమె వద్ద నుండి డిజిటల్ డేటా, పలు ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు.తనను (ప్రేమించనందుకు (ప్రభాకర్‌ను ఇరికించాలన్న ఉద్దేశంతోనే ఆమె ఈ చర్యలకు పాల్పడిందని పోలీసులు వెల్లడించారు. తమిళనాడు రాజధాని చెన్నైలో ఓ మల్టీనేషనల్ కంపెనీలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఇంజినీర్ రెనె జోషిడానే.. గుజరాత్ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించి ముప్పుతిప్పలు పెట్టింది. వరుస బాంబు బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించి, ఆమెను అరెస్ట్ చేశారు. అయితే ఆమె పంపించిన ఈమెయిల్స్ నకిలీ ఇమెయిల్ ఐడీలు, వర్చువల్ (ప్రైవేట్ నెట్‌వర్క్‌లు (ఎఖజై), డార్క్ వెబ్ నుంచి వచ్చాయి. ఈ (క్రమంలో బాంబు బెదిరింపులకు ఎందుకు పాల్పడ్డావని పోలీసులు (ప్రశ్నించగా ఆమె చెప్పిన సమాధానం మరింత షాక్‌కు గురి చేసింది. తాను (ప్రేమించిన విజయ్ (ప్రభాకర్ అనే వ్యక్తి తనను మోసం చేసి మరో అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడని, అతడిపై కక్ష సాధించేందుకే అతడి పేరుతో బాంబ్ బెదిరింపు ఈమెయిల్స్ పంపినట్లు జోషిడా తెలిపింది. బెదిరింపు మెయిల్స్ కేసులో అతడు ఇరుక్కుంటాడని భావించినట్లు చెప్పింది. తనను గుర్తించకుండా అన్ని జా(గత్తలు తీసుకున్నప్పటికీ.. చిన్న పొరబాటువల్ల దొరికిపోయిందని పోలీసులు వెల్లడించారు. ఇంత పెద్ద మోసం వెనుక మరెవరైనా ఉన్నారా? లేదా ఆమె ఒంటరిగా చేసిన చర్యలేనా? అన్న కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. 11 రా(ష్ట్రాల పోలీస్ విభాగాలు మిగతా సమాచారాన్ని సేకరిస్తున్నాయి.

# ఆ భూతం మళ్లీ రాదు

**వెనుకబడ్డ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేవారికి అధిక ప్రోత్సాహకాలు**
**సమాజంలో అసమానతల్ని తొలగించాలి**
**విధాన నిర్ణేతగా అది నా బాధ్యత**
**ఫిక్కీ సమావేశంలో చంద్రబాబు వెల్లడి**
**రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి**
**పారిశ్రామికవేత్తలకు సీఎం పిలుపు**

**స్వర్ణసాగరం అమరావతి**

వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ ప్రోత్సాహకాలు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. "ఏపీకి నేను తీసుకొచ్చిన బ్రాండ్‌ను గత ప్రభుత్వం ధ్వంసం చేసింది. గత జగన్ ప్రభుత్వ పాలనలో పెట్టుబడిదారులకు చేదు అనుభవాలు ఎదురయ్యాయి. మళ్లీ ఆ భూతం అధికారంలోకి వస్తే మా పరిస్థితి ఏంటని కొందరు పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారు. అలా జరగదు.. భయం వద్దు.. ఆ భూతం మళ్లీ రాదు. దానికి నాదీ హామీ.. నేను ఈసారి ఏమరుపాటుగా లేను. ఈ ప్రభుత్వమే కొనసాగేలా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాను. కేంద్ర ప్రభు త్వ సహకారంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో ధైర్యంగా పెట్టుబడులు పెట్టండి. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లుగా దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉంది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా పని చేస్తున్నాం. 2.47 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరాలని ప్రణాళికలు సిద్ధం చేశాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియం ఎగుమతులు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కాబట్టి గత ఐదేళ్ల పాలనను పెట్టుబడిదారులు మరిచిపోవాలి. ఎలాంటి భయాలు లేకుండా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టుకోవచ్చు." అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఫిక్కీ అధ్యక్షుడు హర్షవర్ధన్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ విజయ్ శంకర్, ఏపీ చైర్మన్ ఎం.ప్రభాకర్‌రావు, డైరెక్టర్ జనరల్ జ్యోతి విజ్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా సీఎం ఏమన్నారంటే..

**సీమకు గ్రీన్.. ఉత్తరాంధ్రకు గూగుల్..**

"పాలసీ మేకర్‌గా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడం నా బాధ్యత. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే కంపెనీలకు ఎక్కువ ప్రోత్సాహకాలు అందిస్తాం. రాష్ట్రంలో వెయ్యి కిమీ తీర ప్రాంతం ఉంది. ప్రతి 50 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 20 పోర్టులు నిర్మిస్తున్నాం. మరో 15 విమానాశ్రయాలు ఏర్పాటుచేస్తున్నాం. అత్యంత కీలకమైన కలకత్తా-చెన్నై, చెన్నై-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్లు పురోగతిలో ఉన్నాయి. కలకత్తా-చెన్నై రైలు మార్గాన్ని నాలుగు లైన్లుగా విస్తరించే పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఆర్సెలర్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ రూ. 1.45 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. బీపీసీఎల్ రూ. ఒక లక్ష కోట్లు, ఎల్జీ సంస్థ శ్రీసిటీలో రూ 5 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. ఒక్క గ్రీన్ ఎనర్జీ రంగంలోనే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు తెచ్చి.. 7.50 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. మీకు అనువైన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి.. మీరూ అభివృద్ధి చెందండి."



**పెట్టుబడులు రావాలి.. పేదరికం పోవాలి**

"పెట్టుబడుల ద్వారా రాష్ట్రానికి సంపద పెరుగుతుంది. ఆ సంపదను సంక్షేమం రూపంలో పేదలకు అందిస్తాం. ప్రభుత్వాధినేతగా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడం నా ముందున్న ఏకైక లక్ష్యం. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ముందుకు రావాలి. సమాజంలో ఒకవైపు మిలియన్, ట్రిలియన్ డాలర్ల ఆస్తిపరులు ఒకవైపు.. పూటగడవని అభాగ్యులు మరోవైపు ఉన్నారు. ఈ అసమానతలను తొలగించడమే మా ప్రభుత్వ ప్ర?థమ ప్రాధాన్యం. సమాజం నుంచి ఎంతో తీసుకుని అభివృద్ధి చెందినవారు.. ఇప్పుడు సమాజానికి సేవల చేయాల్సిన సమయం వచ్చింది. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించేందుకే ప్రభుత్వం పీ-4 విధానాన్ని ప్రమోట్ చేస్తోంది. దీనికి పారిశ్రామికవేత్తలందరూ సహకరించాలి.'

ఒకప్పుడు ఐటీతో అభివృద్ధి..ఇప్పుడు డేటాతో సంపద

"ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేశాను. ఫలితంగా మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ కంపెనీలతో హైదరాబాద్ ఇప్పుడు ఐటీ కేంద్రంగా మారింది. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్, ఏఐలపై ఫోకస్ పెట్టాం. సమాచారం అతి పెద్ద ఆస్తిగా మారుతున్న ప్రస్తుత కాలంలో క్వాంటమ్ కంప్యూటింగ్ సమీప భవిష్యత్తులో అత్యంత కీలకంగా మారనుంది. టెక్నాలజీ ద్వారా ఆర్థికాభివృద్ధితోపాటు సామాన్యులకు మెరుగైన సేవలు అందించవచ్చు. నేరాలను కట్టడి చేయవచ్చు. డ్రోన్లతో పోలీసు పెట్రోలింగ్ చేయవచ్చు. ఎక్కువమందితో చేసే పనిని ఒక్క డ్రోన్‌తోనే చేయవచ్చు. మన ఆరోగ్యం ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఆసుపత్రుల ఖర్చులు కూడా తగ్గుతాయి. ప్రజారోగ్య పరిరక్షణకు టెక్నాలజీని ఏవిధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి కసరత్తు చేస్తున్నాం. నవంబరు నాటికి రాష్ట్రంలో చిన్నపిల్లలతోసహా అందరికీ ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని జియో ట్యాగింగ్ చేస్తున్నాం. దాదాపు 50 అంశాలకు సంబంధించిన డేటా ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తుఫాన్లు, వరదల వంటి విపత్తులపై 95న కచ్చితత్వంతో ముందస్తు హెచ్చరికలు జారీ చేయవచ్చు. టెక్నాలజీని ఉపయోగించుకోవడం ద్వారా ఏపీని ప్రపంచంలోనే పర్యావరణంలో అగ్రగామిగా నిలపాలనేది లక్ష్యం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి 703 సేవలను అందిస్తాం. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. భవిష్యత్తులో వాయిస్ ఆధారిత బస్సు రిజర్వేషన్ సేవలనూ అందుబాటులోకి తీసుకురాను న్నాం".

# 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'..

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ స్థాయిలో గతంలో ఏనాడూ లేదు. అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారాయన. చంద్రబాబునాయుడు.. ఈ వ్యతిరేకత మధ్య, ప్రజలకు మంచి చేయాల్సింది పోయి, ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారు. అందుకే ఈరోజు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్‌తో పాటు, అణిచివేత చూస్తున్నాం. రెడ్‌బుక్ పాలన చూస్తున్నాం. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం మధ్య స్పష్టంగా తేడా కనిపిస్తోంది. మన 5 ఏళ్ల పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందించాం. పార్టీ చూడకుండా మంచి చేశాం. అదే ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోంది ఏమిటంటే, కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, విచ్చలవిడిగా అన్యాయాలు కనిపిస్తున్నాయి.

**అన్ని వ్యవస్థలు విధ్వంసం**

మన ప్రభుత్వంలో ఎప్పుడూ చూడని విధంగా విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులతో పాటు, పాలనలో పూర్తి పారదర్శకత చూపాం. దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించాం. ఇలా ఎన్నో మార్పులు చూశాం. కానీ చంద్రబాబు ఈ ఏడాది పాలనలో మోసం, దగా తప్ప ఏమీ లేదు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతుంది.

**రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో.. ఉద్దేశమిదే**

ఏడాది పాలనలో చంద్రబాబు వల్ల ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? ఈ ఏడాది కూడా పథకాలు లేవు కాబట్టి, ఇంకా ఎంత నష్టం జరుగుతోంది. మరోవైపు మన ప్రభుత్వం ఉండి ఉంటే, ఎంతెంత ప్రయోజనాలు అనేది చెప్పాలి. చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలి. చంద్రబాబు తానిచ్చిన హామీల రిబ్బన్ కూడా కట్ చేయకుండా, అన్నీ అమలు చేశామని చెబుతున్నాడు. ఎవరైనా ప్రశ్నిస్తే, నాలుక మందం అంటున్నాడు. ఈరోజు ఇక్కడ ఒక కార్యక్రమం ప్రారంభం. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఏం చెప్పాడు? ఇప్పుడు ఎలా మోసం చేస్తున్నాడు? అన్నింటిపై గ్రామ గ్రామాన, తీసుకుపోయేదే ఈ కార్యక్రమం. దీని పేరు.. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో' అదే తెలుగులో.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..'

**చంద్రబాబు హామీలు. బాండ్లు**

ఎన్నికల ముందు చంద్రబాబు ఏమన్నాడు? జగన్ చేస్తున్నవే కాకుండా. అంతకు మించి ఇస్తానన్నాడు. జగన్‌కన్నా ఎక్కువ చేస్తానన్నాడు. %-% ఆ మాటలు చెప్పడమే కాకుండా, ప్రతి ఇంటికి తన నాయకులు, కార్యకర్తలను పంపించి.. ఆ కుటుంబం వద్దనే వారు కూర్చుని, మిస్డ్ కాల్ ఇప్పించారు. దాంతో ఓటీపీ వచ్చింది. దాన్ని ఎంటర్ చేయగానే, ఆ కుటుంబంలో ఎవరెవరికి ఏ పథకం వర్తిస్తుంది. దాని వల్ల ఎంతెంత వస్తుంది? అన్న వివరాలతో బాండ్ వస్తుంది.

చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ రూపంలో ఇంటింటికీ చేర్చాలి

దానిపై ఏమని ఉంటుంది అంటే..

చంద్రబాబునాయుడు అనే నేను, మన రాష్ట్ర ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, త్రికరణ శుద్ధిగా



ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంటూ ఆయన, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ సంతకం చేశారు. ఇంకా ఏయే పథకాల ద్వారా ఆ ఇంటికి ఎంతెంత వస్తుంది.. అంటూ పథకాలు వివరించారు. తల్లికి వందనం కింద ఇంత, అన్నదాతా సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి.. ఈ పథకాల కింద మీరు అర్హులయ్యారు. మీకు 2024 జూన్ నుంచే ఆ మొత్తం అందుతుంది.

**ప్రలోభాలు. పచ్చి మోసం**

ఏపీ ప్రజలకు ఇలా బాండ్లు ఇచ్చి, ప్రలోభాలు పెట్టి, చంద్రబాబు అండ్ కో పచ్చి మోసం చేశారు. అవన్నీ ఇప్పుడు ప్రజల్లో ప్రస్తావిస్తున్నాం. అందుకే ప్రజలంతా డిమాండ్ చేయాలి. మాకు జూన్ 2024 నుంచి ఇస్తామన్నావు. కానీ ఇవ్వలేదు. మాకు ఇంత బాకీ ఉన్నావు. మరి ఈ ఏడాది ఎప్పుడిస్తున్నావు? అంటూ ప్రజలు చంద్రబాబును నిలదీయాలి. అడగాలి.

**ఇవన్నీ ఎగ్గొట్టారు**

ఒకవైపు అన్ని పథకాలు ఎగ్గొట్టిన చంద్రబాబు, మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. ప్రతి త్రైమాసికానికి ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్. ఆరు త్రైమాసికాలు పెండింగ్. అలా రూ.700 కోట్ల చొప్పున మొత్తం రూ.4200 కోట్లు. కానీ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. మరోవైపు వసతి దీవెన కింద ఏటా రూ.1100 చొప్పున రెండేళ్లకు రూ.2,200 కోట్లు. పెండింగ్. ఆరోగ్యశ్రీ. నెలకు రూ.300 కోట్లు. అలా ఏడాదికి రూ.3,600 కోట్లు బకాయిలు. దీంతో నిరుపేదలకు పథకంలో వైద్య సేవలు అందడం లేదు. ఆరోగ్య ఆసరా లేనే లేదు. చేయూత, ఆసరా.. ఇలా ఏ పథకం లేదు. వ్యవసాయం తిరోగమనం. ఎక్కడా పంటలకు కనీస గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేనే లేదు.

**ఐదు వారాల కార్యక్రమం**

వీటన్నింటి మధ్య.. మనం రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం మొదలు పెడుతున్నాం. ఈ కార్యక్రమాన్ని 5 వారాలు చేద్దాం. తొలుత పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు. పార్టీ జిల్లా అధ్యక్షులు పాల్గొంటారు. వీళ్లు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తారు. ఆ తర్వాత రెండు బటన్లు నొక్కితే, చంద్రబాబు మ్యానిఫెస్టో, బాండ్లు వస్తాయి. మరో బటన్ నొక్కితే, ఒక్కో కుటుంబం ఎంతెంత నష్టపోయిందో వస్తుంది. ఆ వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. రెండో దశలో నియోజకవర్గ స్థాయిలో, మూడో దశలో మండల స్థాయిలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ. ఆ స్థాయి నాయకుల ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. నాలుగో దశలో గ్రామస్థాయిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. అందరికీ అర్థమయ్యేలా వివరించాలి. ఇందులో గ్రామ కమిటీలను ఇన్‌వాల్వ్ చేయాలి. ఈ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడే ఎక్కడైనా మండల, గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి కాకపోతే.. దాన్నీ పూర్తి చేయాలి. 5 వారాల ఈ కార్యక్రమం జరిగే నాటికి గ్రామస్థాయిలో కూడా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి కావాలి. చంద్రబాబు పచ్చి మోసాలు ప్రజలకు వివరించడమే మన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే.. ప్రజాగళం. సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయి. అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయి. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత? అనేది కూడా తెలుస్తుంది. అన్ని పథకాల ద్వారా ఆ ఇంటికి (పథకాల వారీగా) నెలకు ఎంతెంత చొప్పున, ఏడాదికి ఎంత వస్తుంది?. అలా 5 ఏళ్లలో ఆ ఇంటికి మొత్తం ఎంత నగదు అందుతుంది.. అని చెబుతూ సంతకాలు చేసి మరీ ప్రతి ఇంటికి బాండ్ పంపారు. కానీ ఒక్క రూపాయి కూడా అందలేదు. ఆ బాండ్ల మీద చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫోటోలతో పాటు, వాటిపై పార్టీ నాయకుల సంతకాలు పెట్టి, ఇంటింటా పంచారు. అవన్నీ రెడీగా పెట్టుకోండి. మీ ఇంటికి టీడీపీ నాయకులు రాగానే నిలదీయాలి. గత ఏడాది నుంచి ఇంత బాకీ. ఈ ఏడాది ఇంకా ఎంత రావాలి అనేది తెలియజేయాలి. ఇవే కాకుండా, చంద్రబాబు గత ఎన్నికల్లో ఏం చెప్పారు? పథకాల వారీగా వివరిస్తూ.. వాస్తవానికి ఇప్పుడు ఏం చేస్తున్నారు?. తల్లికి వందనం మొదలు ఉచిత బస్సు వరకు అన్నీ నేను మాట్లాడిన మాటలు.. పక్కనే చంద్రబాబునాయుడివి నాటి మాటలు చూపుతూ.. సూటిగా ప్రశ్నించేలా ఈ కార్యక్రమం ఉంటుంది.

**ప్రజలతో మమేకం కావాలి**

ఏడాది గడిచింది. హానీమూన్ పీరియడ్ ముగిసింది. ఇక నుంచి యుద్ధం చేయాల్సిందే. కాబట్టి అందరినీ కలుపుకుపోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఇది ఎమ్మెల్యే అభ్యర్థులకు చాలా కీలకం. ప్రజా సమస్యలు తెలుసుకోవాలి. వారికి అందుబాటులో ఉండాలి. ప్రజల సమస్యలపై పోరాడాలి. అప్పుడే మనం సత్తా చూపగలం.

**ఇది రాక్షస రాజ్యం. అందుకే..**

ప్రజా సమస్యలపై మనం పోరాడాలి. వారితో మమేకం కావాలి. ఎందుకంటే ఇది రాక్షస రాజ్యం. ప్రజలకు సమస్యలు పరిష్కారం కావడం లేదు. కలెక్టర్ల దగ్గరకు పోయినా, ప్రయోజనం ఉండడం లేదు. కాబట్టి, మనం ప్రతి చోటా, ప్రతి క్షణం ప్రజలతో మమేకం కావాలి. వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలి. కృషి చేయాలి. చివరగా.. ఈనెల 4న 'వెన్నుపోటు దినం' బాగా చేశారు. మీ అందరికీ నా అభినందనలు. మొన్నటి యువతపోరు చాలా చోట్ల బాగా జరిగింది. వారందరికీ కూడా నా అభినందనలు అని వైఎస్ జగన్ కేడర్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు, పార్టీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు హాజరయ్యారు.

## 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది

-మొదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు. జగన్ పల్నాడు జిల్లా పర్యటనతో ముగ్గురు ప్రాణాలను తీశారని ఫైర్ అయ్యారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే చిన్న పిల్లలు కూడా పక్కకు తప్పుకుంటారని.. కానీ జగన్ తన కాన్వాయ్‌ని రోడ్డు మీదనే ఉంచడంతో అన్యాయంగా ఓ యువకుడు ప్రాణం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రచార పిచ్చితో మధు అనే యువకుడి ప్రాణం పోయిందని అన్నారు. ఆ రోజు అంబులెన్స్‌కు దారి ఇచ్చి ఉంటే మధు బతికేవారని తెలిపారు హోం మంత్రి అనిత.

**ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా..**

పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా అని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. మైండ్ గేమ్‌లతో వైసీపీ మూకలు చేస్తున్న కుట్రలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. జగన్ తాలూకా సైకో నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. విధ్వంసం, విద్వేషానికి బ్రా%శీ%డ్ అంబాసిడర్ జగన్ అని ఆరోపించారు. ఎక్కడ ఎవరూ చనిపోతారా అని ఎదురు చూస్తున్న ఆయన స్వభావం అందరికీ అర్థమవుతోందని చెప్పుకొచ్చారు హోం మంత్రి అనిత.

**విధ్వంసాలను రెచ్చగొడుతున్నారు...**

ఎమర్జెన్సీ విధించిన రోజునే జగన్ ప్రజావేదిక కూల్చారని హోం మంత్రి అనిత మండిపడ్డారు. విధ్వంసాలను మళ్లీ రెచ్చగొట్టేందుకు జగన్ సిద్ధమవుతున్నారని ధ్వజమెత్తారు. 2019 నుంచి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనే నడిచిందని ఆక్షేపించారు. ఇప్పుడు నీతులు చెబుతున్న జగన్‌కు గత ఐదేళ్ల విధ్వంసాన్ని అతనికే గుర్తు చేయాలని అన్నారు. నోటి పారుదల శాఖ నుంచి అంబటి రాంబాబు ఇంకా బయటకు రానట్లున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు.

**గంజాయిపై ఉక్కుపాదం..**

అంతకుముందు... సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు హోం మంత్రి అనిత. గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటిస్తారని చెప్పారు హోం మంత్రి అనిత. ఈ సందర్భంగా 26, 27వ తేదీల్లో గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 26వ తేదీన యాంటీ నార్కోటిక్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వెల్లడించారు. శ్రీ కన్వెన్షన్‌లో యువత, విద్యార్థులతో మాదక ద్రవ్యాల వినియోగంపై జరిగే నష్టాల గురించి సమావేశం జరుగుతుందని తెలిపారు. గురువారం ఫీవర్ ఆస్పత్రి నుంచి చిల్లీస్ సెంటర్ వరకు యాంటీ నార్కోటిక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## ప్రజలు మనపై బాధ్యత పెట్టారు,
# జాగ్రత్తగా పని చేయాలి

**స్వర్ణసాగరం అమరావతి**

రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రజలు మనమైన ఎంతో నమ్మకంతో ప్రజలు మనపై బాధ్యత పెట్టారని, కష్టపడి ప్రజాసమస్యలు పరిష్కరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నం అంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటేనే మచిలీపట్నం. ఇక్కడ ఎప్పుడైతే గెలిచామో అప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించాం. మంత్రి కొల్లు రవీంద్రపై గత ప్రభుత్వంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టి వేధించినా టీడీపీ కోసం, చంద్రబాబునాయుడు గారికోసం నిలబడ్డారు. మచిలీపట్నంలో అక్రమ కేసులతో ఎంత వేధించినా పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయాన్ని సాధించి పెట్టిన కార్యకర్తలకు నమస్కారాలు. నేను ఈ రోజు మచిలీపట్నం వస్తుంటే అడుగడుగునా పోలీసులు ఉన్నారు. - మిగతా3లోమనపై అక్రమ కేసులు పెట్టిన వారే మనకు సెల్యూట్ కొట్టారంటే అదీ ప్రజాస్వామ్య గొప్పదనం. చంద్రబాబు గారి మొండిధైర్యం మామూలుది కాదు. 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన వ్యక్తి. 2014-19 మధ్య చంద్రబాబు గారు కట్టిన బ్లాక్ లోనే ఆయనను అక్రమంగా నిర్బంధించారు. జైలు నుంచి చంద్రబాబునాయుడు గారు పులిలా బయటకు వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మనకు సెల్యూట్ లు కొడతారు. పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు. పార్టీ కోసం కంటిచూపు పోగొట్టుకున్న చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్యలే మనకు ఆదర్శనం. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్క రించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడా. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి.

**ఈ ఏడాది నిరుద్యోగ భృతి అందిస్తాం**

దేశంలో ఏ పార్టీకి రానివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పుకోవాలి. మెగా డీఎస్సీ ద్వారా 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం. పెద్దఎత్తున కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఈ ఏడాది నిరుద్యోగ భృతి మొదలుపెడుతున్నాం. భూమి కన్నా ఎక్కువ భారం మోసేది మహిళ. వారిని గౌరవించాలనేది టీడీపీ నినాదం. మహిళలను గౌరవించాలనేది ముందు మన ఇంట్లో మొదలవ్వాలి. 50శాతం పనులు మగవారు, 50శాతం పనులు ఆడవారు చేయాలని పాఠ్యాంశాల్లో పెట్టాం. జులై 5న మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలి. ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటి వరకు 2 కోట్ల సిలిండర్లు అందించాం. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సీడీ మొత్తాన్ని మహిళల అకౌంట్లలో జమచేస్తాం. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగ పెన్షన్ రూ.6వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15వేలు పెన్షన్ అందిస్తున్నాం.

**కూటమి ప్రభుత్వ అభివృద్ధిని జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలి**

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లాలి. జులై 2 నుంచి సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టూ డోర్ ప్రచారం చేయాలి. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తాం. ఇకపై ప్రతి ఒక్కరు నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలి. కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నేను అది చూసుకుని వెళ్లకుండా ముందుగా కార్యకర్తలతో సమావేశం అయ్యాను. ఇకపై నేతలందరూ నియోజకవర్గ పర్యటనల్లో కార్యకర్తలతో భేటీ కావాలి.

**వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు**

వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతు న్నారు. ప్రతిపక్ష నేత ఇప్పటికీ ప్రజలను కలుసుకోవడం లేదు. కార్యకర్తలను కలవడం లేదు. రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్ రూమ్ లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం. పార్టీ నేతలు, కార్యకర్తలకు అహంకారం వద్దు. సౌమ్యంగా ఉండాలి. అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

**ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది**

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్ర సహకారం వల్లే మనం ముందుకు వెళ్లగలుగుతున్నాం. ఏపీ అన్ని కోరికలను ప్రధాని నరేంద్ర మోదీ గారు తీరుస్తున్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో 3 లక్షల మంది యోగసనాలతో గిన్నీస్ బుక్ రికార్డ్ సృష్టించి మోదీ గారికి కానుకగా ఇచ్చాం. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయి. కూటని బలోపేతం చేద్దాం. ప్రభుత్వం, పార్టీ జోడెద్దుల బండి. రెండింటినీ నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, జోనల్ ఇంఛార్జ్ మంతెన సత్యనారాయణ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, నియోజకవర్గ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# లేబూరు పున్నూరు గ్రామాలలోపాలం పిలుస్తుంది.






ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 25

మండలంలోని లేబూరు -1, పున్నూరు గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని .నిర్వహించారుఈ సందర్భంగాఎం ఏ ఓ డి రఘు నాథ రెడ్డి మాట్లాడుతూ,వరిలో కలుపు నివారణ చర్యలు గురించి రైతులకు వివరించడం జరిగింది.

1.నాట్లు నాటిన 3/5 రోజులు లోపల ఒక ఎకరాకు 80 గ్రాములు పైర జోసల్ఫ్యూరాన్ ఇథైల్ ,0.5 m.l ల నీటిని కలిపి , 20 కేజీలు ఇసుకతో కలిపి పొలంలో సమానంగా చల్లుకోవాలి.

2.ఒక ఎకరానికి 45 గ్రాముల అక్సా దయారిల్ మందును ఒక అర లీటర్లు నీటిలో కలుపుకొని ,దీనిని 20 కేజీలు ఇసుకలో కలిపి పొలంలో చల్లు కోవాలి..

3. 15 నుంచి 20 రోజుల తర్వాత ఒక ఎకరాకి 100 నుంచి 120 లీటర్ల బిస్ ఫైరిపాక్ సోడియంని పిచికారి చేసుకోవాలి.

4. 40 నుంచి 45 రోజుల తర్వాత కేవలం వెడల్పు లాంటి ఆకులు గల కలుపు వస్తుంది.

5.వాటి నివారణ కోసం ఎకరాకు 400 మిల్లీలీటర్ల 2,4 డి ఏమై న్ సాల్ట్ , 200 లీ. ల నీటికి కలిపి పిచికారీ చేసుకోవడం వల్ల ఆకులు కలుపు నివారణ అవుతుంది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. ఎం ఏ ఓ డి .రఘు నాథ రెడ్డి ఎంపీఈవో టియమున గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించిన ఈవో పెంచల కిషోర్



రాష్ట్రవ్యాప్తంగా 60 వేల మట్టి గణపతి లను అందజేయనున్న కుమారస్వామి

కాణిపాకం జూన్ 25 స్వర్ణ సాగరం

మట్టి గణపతి లను పూజించిన ఆలయ ఈవో పెంచల కిషోర్ . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం నందు బుధవారం దేవస్థానం ఈవో పెంచల కిషోర్ చేతుల మీదుగా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు, కుమార స్వామి అనే భక్తుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో 60 వేల మట్టి గణపతి లను అందజేయనున్నారు, కావున మొదటిగా కాణిపాకంలో దేవస్థానం ఈవో కి మరియు సిబ్బందికి, అర్చకులు, వేద పండితులు, అందజేశారు.

## కాలనీవాసులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులకు ఆదేశాలు

కొయ్యలగూడెం జూన్ 25 (స్వర్ణ సాగరం)





కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న చాపల పేట సమీపంలో గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోవటం వల్ల లబ్ధిదారులు చాలా ఇబ్బంది పడటం ఆ కాలనీ వాసులకు కరెంట్ మంచినీటి సౌకర్యం లేక ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోవటం జరిగింది ఉన్నత అధికారులకు గతంలో ఫిర్యాదులు చేసిన పట్టించుకోక పోవటంతో కాలనీ వాసులు ఏలూరు జిల్లా కలెక్టర్ దృష్టికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దృష్టిలో పెట్టడంతో కాలనీవాసులు పడే ఇబ్బందులు తెలియచేయటంతో వెంటనే చిర్రి బాలరాజు స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో స్వయంగా ఆయన మాట్లాడి చేపలపేట వద్ద ఉన్న కాలనీ వాసులకు ఏమి కావాలన్నా వెంటనే కాలనీ వాసులను కలిసి వారి సమస్యలు పరిష్కరించండి అని హెచ్చరించగా అధికారులు స్పందించి కాలనీ వాసులను కలిసి మీ సమస్యలు ఏమిటో తెలియజేయండి అనగా అక్కడ ఉన్న కాలనీ వాసులైన మిరియాల రమేష్ స్వయంగా అధికారులతో కాలనీవాసు సమస్యలు చెప్పడం జరిగింది 1, రోడ్డునిర్మాణం, 2, మంచినీటి ట్యాంక్ నిర్మించటం, 3, విద్యుత్ సరపరా చేయాలి, ముందు ఈ సమస్యలు పరిష్కరించాలని మిరియాల రమేష్ అన్నారు, కాలనీ వాసులైన ఇస్మాయిల్, శ్రీను, వెంకటేశ్వరరావు, అనంత, తదితర కాలనీవాసులు అధికారులకు తెలియజేశారు

## నెల్లూరు గవర్నింగ్ బాడీ మీటింగ్ లో మంత్రుల దృష్టికి గిరిజన సమస్యలు



నెల్లూరు స్వర్ణసాగరం జూన్ 25

నెల్లూరు గవర్నింగ్ బాడీ సమావేశంలో పాల్గొనడానికి నెల్లూరు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిషు సంక్షేమ మరియు గిరిజన శాఖమాత్యులు గుమ్మిడి సంధ్యారాణి ని వేటగిరి సుధాకరరావు కలిసి గురుకుల పాఠశాలల భవనాలకు మరమ్మతులు చేయడానికి నిధులు కేటాయించాలని, చిట్టేడు గురుకుల పాఠశాల భవనాలు రూఫ్ పెచ్చులు వూడి పడుతున్నాయని, పిల్లర్స్ పగుళ్ళు ఇచ్చి కూలిపోయే పరిస్థితిలో వున్నాయని, తలుపులు కిటికీలు ఏర్పాటు చేయాలని, అంతే కాకుండా కొడవలూరు మండలం చంద్రశేఖర పురం బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ గోడ కూలి పోవడం వలన బాలికలు అబద్రతా భావనలో వున్నారని వెంటనే ప్రహరీ గోడ నిర్మించి బాలికలకు రక్షణ కల్పించాలని, అదే విధంగా గిరిజనులకు 2004 నుండి 2019 వరకు నిర్మాణం చేసిన పక్కా గృహాలకు తలుపులు కిటికీలు, పూత పనులు చేసి వదిలివేయడం, బేస్ మెంట్లు కట్టి వదిలి వేసిన ఇండ్లు పాత స్కీం నుండి తొలిగించి కొత్త స్కీమ్ లో చేర్పించి అసంపూర్తిగా మిగిలిన ఇండ్లు పూర్తి చేయించి గిరిజనులకు సహాయం చేయాలని కోరడం, నెల్లూరు ఐటీడీఏ కు నిధులు కేటాయించడంతో పాటు వైస్సార్సీపీ ప్రభుత్వం రద్దు చేసిన సబ్సిడీ పథకాలను వెంటనే పునరుద్దరించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమములో యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు వేటగిరి సుధాకరరావు, తలపల మురళి పాల్గొన్నారు

## విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

కుప్పం స్వర్ణసాగరం న్యూస్



కుప్పం పట్టణం కొత్తపేట లోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణప్ప విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల కమిటి అధ్యక్షురాలు రోజా మదన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు కన్నన్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. విద్యార్థులకు తమ చేతుల మీదగా కిట్లు అందించిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం విద్యా శాఖ మంత్రి వినూత్న పతకాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా తల్లికి వందనం, విద్యా కిట్ల పంపిణీ పతకాలను అమలు చేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యా శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట టిడిపి ఇన్చార్జ్ ముఖేష్ (అప్పు), షాదీ మహల్ మాజీ అధ్యక్షులు అన్సర్ భాష, నాయకులు కృష్ణ నాట్టార్, వరదరాజులు, లోకేష్, భరత్, ఆర్ముగం, మురళి, తిరుమగల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కూల్ బీచ్ జ్యూస్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎం.ఎల్.ఎ మురళీమోహన్

### జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం, రైతులు సమన్వయంతో ముందుకెళ్ళాలి మురళీమోహన్

ఐరాల జూన్ 25 స్వర్ణ సాగరం



ఐరాల పూతలపట్టు మండలం, పి.కొత్తకోట సమీపంలో గల కూల్ బీచ్ జ్యూస్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల నుండి మామిడి కొనుగోలు చేసే విధానాన్ని, ప్రాసెసింగ్, గ్రేడింగ్ నిల్వ మరియు ప్యాకేజింగ్ మొదలైన అన్ని దశలను పరిశీలించి మామిడి రైతులతో మాట్లాడారు. అనంతరం జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యంకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం క్రమపద్ధతితో రైతుల నుండి మామిడి కాయలు కొనుగోలు చేయాలని సూచించారు. మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. మామిడి రైతులు ఫ్యాక్టరీ యాజమాన్యంకు సహకరించాలని, రైతులకు నిర్దేశి ంచిన సమయంలో పక్వా నికి వచ్చిన మామిడి కాయలను ఫ్యాక్టరీల వద్దకు తీసుకెళ్ళాలని కోరారు. మామిడి సీజన్ ఉన్న ంత వరకూ రైతులకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం మామి డి రైతులకు అందిస్తున్న సబ్సిడీ అర్హులైన వారందరికి అందు తుందని, మామిడి రైతులు ఆందోళన చె ందాల్సిన అవస రం లేద న్నారు. మామిడి సీజన్ ఉన్నంత కాలం ఫ్యాక్టరీ యాజ మాన్యం రైతుల నుండి మామిడి కాయలు కొ నుగోలు చేస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన లేదని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు తహసిల్దార్ రమేష్ బాబు, పూతలపట్టు మండల టిడిపి అధ్యక్షులు దొరబాబు చౌదరి, మరియు మామిడి రైతులు మరియు ఫ్యాక్టరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## బుట్టాయిగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ నియామకం



బుట్టాయిగూడెం స్వర్ణ సాగరం

బుట్టాయిగూడెం కరాటం రంగనాయకమ్మ సామజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ నూతన నియామకం మరియు సమావేసం బుధవారం ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో ఆసుపత్రి కి సంబందించిన అభివృద్ధి కార్యకలపాలపై చర్చించారు, అలాగే రోగులకు సంబంధించిన వసతులలో లోపాలుంటే ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ద్రుష్టి కి తీసుకురావాలన్నారు, రానున్న వర్షాకాలం దృష్ట్యా ఏజెన్సీ లోని అన్ని గ్రామాల్లో వైద్యాధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు, ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ద వహించి అందరు ఆరోగ్యం గా ఉండేలా నాణ్యమైన వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు, కూటమి ప్రభుత్వం ప్రజలకి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు, బుట్టాయిగూడెం ఆసుపత్రి లో వైద్యులు అలాగే ఇతర విషయాల్లో పలు పిర్యాదులు వచ్చాయాని ఆ పిర్యాదులు దృష్టిలో ఉంచుకొని డాక్టర్ లు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ బుట్టాయిగూడెం ఆసుపత్రి కి వైద్యం లో వన్నె తెచ్చే విధంగా నడవాలని ఎమ్మెల్యే సూచించారు,నూతన కమిటీ లో సభ్యులు గా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కరాటం శ్రీకాంత్, కరిమికొండ శివాజీ,డాక్టర్ బి. వసుందర, కరాటం జయ శిరీష,పంచాయతీ కార్యదర్శి ఉప్పె దేవప్రియుడు ,ఎంపిడివో కె. జ్యోతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జనసేన వీర మహిళ నడింపల్లి శివ గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

## 27 ఇందుకూరుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ఇందుకూరుపేట స్వర్ణసాగరం జూన్ 25

ఇందుకూరుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 27 శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సమావేశానికి గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు

## మాచర్ల వారి పాలెం లో పొలం పిలుస్తుంది



రైతులకు వ్యవసాయ సూచనలు చేసిన అధికారులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 25

మండలంలోని మాచర్ల వారి పాలెం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ కె వి కె వ్యవసాయ శాస్త్రవేత్తలు శివ జ్యోతి ఇందుకూరుపేట ఏ డి ఏ రాజకుమార్ ఎంఏఓ శిరీష రాణి ఇఫ్కో మేనేజర్ లక్ష్మీనారాయణరైతాంగానికి అవసరమైన వ్యవసాయ సూచనలు ఎరువుల వినియోగం సేంద్రియ ఎరువుల ఆవశ్యకత భూసార పరీక్షలు తదితర విషయాలను తెలియజేశారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## కాణిపాక స్వామివారిని దర్శించుకున్న బండ్ల గణేష్



కాణిపాకం జూన్ 25 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో బండ్ల గణేష్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ని దర్శించుకున్న ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ కుటుంబ సమేతంగా స్వామివారి ని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నేరం



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 25

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, చేయించుకున్నా చట్టరిత్యా నేరమని కనిగిరి ఆర్ డి ఒ కేశవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై డివిజన్ స్థాయి మల్టీ మెంబర్ అథారిటీ సలహా కమిటీ సమావేశాన్ని ఆర్ డి ఒ ఆఫీస్ లో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ డి ఒ మాట్లాడుతూ గర్భస్థ శిశువులను కాపాడే బాధ్యత అందరిపై ఉందన్నారు. పిసి, పి. ఎన్.డి.టి చట్టం అమలు తీరు, స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యువల్, ఆకస్మిక తనిఖీలు సంబంధిత అధికారులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఆర్ఎంపీ వైద్యుల వైద్య చికిత్సలపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలన్నారు.డిప్యూటీ డి ఎం హెచ్ ఒ డాక్టర్ సృజన మాట్లాడుతూ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.యాక్ట్ ఇంప్లిమెంట్ పై కమిటీ చేస్తున్న కార్యక్రమాలను ఆర్ డి ఒ కు వివరించారు. కార్యక్రమంలో కమిటి లీగల్ సభ్యులు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి,కనిగిరి పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ ఎ.భాస్కర్ రావు, బంగారు బాల్యం సభ్యులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి-జడ్జి రూపశ్రీ



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 25

జాతీయ లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ పిలుపునిచ్చారు.బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలో ఆమె మాట్లాడుతూ వచ్చే నెల 5న జాతీయ లోక్అదాలత్ నిర్వహించనున్నామని ప్రజలకు ఇదొక సువర్ణావకాశమని అన్నారు.కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకొనుటకు లోక్ అదాలత్ పనిచేస్తుందని అధిక సంఖ్యలో క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు.కార్యక్రమం లో భాగంగా బ్యాంక్ అధికారులకు, మున్సిపాలిటీ, బి ఎస్ ఎన్ ఎల్ అధికారులకు సమావేశం నిర్వహించారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్



ఐరాల, జూన్ 25 స్వర్ణ సాగరం

ఐరాల,విజయవాడలోని కేంద్ర వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన పూతలపట్టు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ సమావేశం అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు వివరించారు. అలాగే రైతులకు వేరుశనగ విత్తనాలు అందించడం లేదని ,మామిడికి గిట్టుబాటు ధర కల్పించడం లేదని వివరించినట్లు తెలిపారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ క్యాడర్ అందరూ ఐక్యమత్యంతో కలిసి ప్రజల పక్షాన ఉండాలని , రైతుల సమస్యలపై పోరాడాలని వివరించినట్లు తెలియజేశారు.

# రేషన్ షాప్ డీలర్ లతో తహసిల్దార్ సుధీర్ రెడ్డి సమావేశం

వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూన్ 25



ప్రజలకు ఇబ్బంది లేకుండా నిత్యావసరకుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తహసీల్దార్ సుధీర్ రెడ్డి సూచించారు.26 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు దివ్యాంగులు, సీనియర్ సిటిజెన్ లకు వారింటివద్దకే బియ్యం పంపిణీ చేయాలని, ప్రభుత్వం నిర్ణయంకు కట్టుబడి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ తునిక యంత్రాలు సాంకేతిక తలెత్తకుండా చూసుకోవాలని తహశీల్దార్ కు తెలిపారు.చెంచుకృష్ణయ్య, రవి, లోకనాదం,సోమసుందరం,బుజ్జమ్మ, బాబు,తదితర రేషన్ షాప్ ల డీలర్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి





## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 25

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.

కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనంగా నూతన భవనం నిర్మాణ మౌలిక వసతులను బుధవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సహకారంతో కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పి యం ఉషా పథకం క్రింద రు.499.89 లక్షలతో నూతన భవన నిర్మాణం ప్రస్తుత భవనం మరమ్మత్తులు మౌళిక వసతులు కల్పనలో నాణ్యత ప్రమానాలు పాటించాలని కాంట్రాక్టర్కు చూచించరు. నూతన భవనం నిర్మాణంలో నాణ్యతలను పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ సంజీవ రాయుడు ఏ ఈ శ్రీనివాసులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యలు పరిష్కరించాలి (ఐద్వా)

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 25

అంతర్జాతీయ మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో టి పి గూడూరు మండలం పేదూరు గ్రామంలో మహిళా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి శివకుమారి గారు మస్తాన్ బి గారు హాజరై మహిళల ఉద్దేశించి మాట్లాడుతూ..... గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని కుటుంబాల్లో మద్యం కలహాలు సృష్టిస్తూ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని మహిళల కొనుగోలు శక్తి కోల్పోయారని గ్రామాల్లో ఉపాధి హామీకి ఎక్కువ మంది మహిళలకి ఉపాధి కల్పించాలని. తల్లికి వందనం చిన్న చిన్న కారణాలవల్ల చాలా మందికి అకౌంట్లో డబ్బులు జమ కాలేదని వీటిని ప్రభుత్వ అధికారులే ప్రజలకి సమస్యను పరిష్కరించి తల్లికి వందనం పడేటట్టు చూడాలని అదేవిధంగా అదేవిధంగా ప్రభుత్వ హామీలలో భాగంగా సూపర్ సిక్స్ అమలు కాలేదని ఉచిత బస్సు మహిళలకి వాగ్దానం ఇంకా నెరవేరలేదని అదేవిధంగా ప్రతి కుటుంబంలో మహిళలకి 1500 రూపాయలు నెలకి ఇస్తానన్న హామీ నెరవేర్చలేదని యువతకి నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇలా అనేక రకాల సమస్యలు ప్రభుత్వం ముందు సవాళ్లుగా ఉన్నాయని వీటన్నిటిని పరిష్కరించాలని ఈ మండలంలో మహిళలు ఐక్యంగా పోరాటాల ముందు ఉండాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మహిళా సంఘం కార్యదర్శి కంది పాటి రమణమ్మ, ప్రభావతమ్మ, అజ్మా, కామేశ్వరమ్మ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మారు బోయిన రాజా మోచర్ల రాధయ్య వెంకటసుబ్బయ్య చిన్నబ్బాయ పాల్గొన్నారు



# డిగ్రీ కళాశాల ఏర్పాటు పై కమిటీ స్థల పరిశీలన.



వరదయ్యపాలెం స్వర్ణ సాగరం జూన్ 25

కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ (ఎఫ్ ఏ సి) వారి ఆదేశాల మేరకు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కమిటీ వరదయ్యపాలెం సందర్శించారు.అర్జీదారు (ఎన్టీఆర్ వెంకయ్య) విజ్ఞప్తితో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, రెండవసారి డిగ్రీ కాలేజ్ ఏర్పాటు కమిటీ వరదయ్యపాలెం రావడం విశేషం.శ్రీకాళహస్తి ఎస్ వి ఏ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై నాగరాజు నాయుడు,సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సుజాత,శ్రీకాళహస్తి ఎస్వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే నరసింహ వర్మ కమిటీ గా వరదయ్యపాలెం సందర్శించారు.ఈ క్రమంలో వరదయ్యపాలెం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి తో కలసి స్థలం పరిశీలించారు.డిగ్రీ కళాశాలకు అనుకూలంగా ఉన్నట్టు, నివేదికన ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ న్యూస్ రిపోర్టర్ కతారి ప్రశాంత్ తో పాటు పాల్గొన్నారు

# ఇందుకూరుపేటటిడిపి సంస్థాగత మండల కమిటీలనియామకం

## "మండల పార్టీ అధ్యక్షులుగా' ఏ కోల్లు'ఉపాధ్యక్షులుగా కూకటి"

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 25



కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో మండలంలోని జగదేవిపేట లో ఎన్నికల పరిశీలకులు తిరుమల నాయుడు ఆధ్వర్యంలో మండల టిడిపి కమిటీని యామకం జరిపి అధ్యక్షులు ఉపాధ్యక్షుల నియామకం జరిపారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులుగా ఏ కొల్లుపవన్ రెడ్డి ఉపాధ్యక్షులుగాకూకటి వెంకటేశ్వర రెడ్డి కార్యదర్శిగా షేక్ ఇస్మాయిల్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు.నూతన కమిటీని సన్మానించారుఈ ఎంపిక ప్రక్రియలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్రనాయుడు పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి కిషోర్ బాబు మండల టిడిపి నేతలు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇందుకూరుపేట మండల టిడిపి కార్యదర్శిగా" షేక్ ఇస్మాయిల్" ఏకగ్రీవంగా నియామకం



## శుభాకాంక్షలు తెలిపిన కుడితిపాలెంటిడిపి నేతలు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 25

ఇందుకూరుపేట మండలం టిడిపి కార్యదర్శిగా కుడితి పాలెంగ్రామానికి చెందిన ఏకగ్రీవంగా ఎంపికైనారు కార్యదర్శిగా ఎంపికైన ఇస్మాయిల్ ను టిడిపి స్థానిక నేతలు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు

# రెవెన్యూ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 25.

రైతులకు అందుబాటులో ఉంటూ భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్న రెవెన్యూ సేవలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక డిప్యూటీ తహసిల్దార్ యువరాజ్ సూచించారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో వివిధ గ్రామాల వీఆర్వోలు తో కలిసి ఆయన మాట్లాడారు. మండలంలోని జీలపాటూరు, పెళ్లకూరు, తాళ్వాయిపాడు, పెన్నేపల్లి, ఆర్లపాడు, శెట్టిగుంట, బంగారంపేట, కానూరు, ఊడిపూడి గ్రామాలలోని రీసర్వే పూర్తి చేసినట్లు చెప్పారు . ఆయా గ్రామాలలో రైతులకు సంబంధించిన భూములను జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (జాయింట్ ఎల్ పీ ఎం ) లో ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం జాయింట్ ఎల్ పీ ఎం లు కలిగిన రైతులు తహసీల్దార్ కార్యాలయంకు వచ్చి మండల సర్వేయర్, గ్రామ సచివాలయ సర్వేయర్ లను సంప్రదించి ఆన్ లైన్ సబ్ డివిజన్ చేయించుకునే అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శ్రీకాళహస్తి పరిశీలకులుగా దామెర

పెళ్ళకూరు స్వర్ణసాగరం జూన్ 25.



శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా పెళ్లకూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన స్వర్ణముఖినది ఆయకట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడును పార్టీ అధిష్టానం నియమించింది. బుధవారం జరిగిన ఎన్నికల సమావేశంలో శ్రీకాళహస్తి రూరల్ మండలం పరిశీలకులుగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకులుగా దామెర నియామకంపై టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, పార్టీ సీనియర్ నాయకులు సిద్ధుల నాయుడు, మురళి నాయుడు, హరి నాయుడు, యుగంధర్, మదన్ నాయుడు, శేఖర్ నాయుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తూ మండలంలోని నెలబల్లి, భీమవరం, అక్కగారి పేట, రావులపాడు, టెంకాయ తోపు, జుమానుగుంట తదితర గ్రామాల్లోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా అన్ని వర్గాల ప్రజలను పార్టీకి అండగా నిలిచేలా.... అనునిత్యం పార్టీ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రసాద్ నాయుడు ను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో తనకంటూ ఒక బ్రాండ్ ను రూపుదిద్దుకొని రైతు శ్రేయస్సు కోసం పనిచేసే నేతగా అందరి మన్ననలు పొందుతున్నారు. అటు శ్రీకాళహస్తి, ఇటు సూళ్లూరుపేట నియోజకవర్గం లోని పార్టీ అభివృద్ధి కోసం తనవంతు నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని, శ్రీ కాళహస్తి వాయు లింగేశ్వర స్వామి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

# మా స్కూలు మాకు కావాలి





## - సిపిఎం పార్టీ ర్యాలీ

**- ఏర్పేడు- జూన్25:**

ఏర్పేడు మండలంలోని పల్లాం పేట హరిజనవాడలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గత 40 సంవత్సరాలుగా ఉంది. దీనిని ప్రభుత్వం విలీనం చేయడం వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వెంకటగిరి - ఏర్పేడు ప్రధాన రహదారిపై విద్యార్థులు, తల్లిదండ్రులు ర్యాలీ చేపట్టి రోడ్డుమీద బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ విలీనం అంటూ 60 మంది పిల్లలు చదువుతున్న ఈ పల్లంపేట స్కూలును కేవలం 32 మంది చదువుతున్న పల్లం స్కూలులో విలీనం చేయడం దారుణమన్నారు. 1985 నుంచి ఉన్న పల్లంపేట స్కూలు 3,4,5 తరగతులను తీసుకెళ్లి 3 కిలోమీటర్ల దూరంలో హైవే రోడ్డుపై ప్రయాణించి వెళ్లి చదువుకోవడం పిల్లల ప్రాణాలతో చలగాటాలని మండిపడ్డారు. గతంలో నాడు నేడు లో లక్షలు వ్యచించి, అన్ని మౌలిక వసతులతో ఈ స్కూలును పునరుద్ధరించారని ఎటువంటి మౌలిక వసతులు లేని పల్లం స్కూల్లో విలీనం చేయడం పిల్లల జీవితాలతో చెలగాటాలని అభిప్రాయ పడ్డారు. స్కూల్ డెవలప్మెంట్ ఇంచార్జ్ సంతకం అనుమతి లేకుండా విలీనం చేయడం హేయమైన చర్యని అన్నారు. గత రెండు రోజుల క్రితమే కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న బడుల విలీన ప్రక్రియను ఆపకపోతే పిల్లలు ప్రభుత్వ బడులు మాని ప్రైవేట్ స్కూల్ బాటను బట్టే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు మండల అధ్యక్షులు సెల్వరాజ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, సిఐటియు మండల సహాయ కార్యదర్శి రాంబాబు, కెవిపిఎస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు వెంకటాద్రి, పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవినింగ్ స్టడీ సెంటర్ ప్రారంభించిన జూలియన్ రాజు





### సర్పంచ్ నగేషం చేతుల మీదుగా విద్యాసామాగ్రి పంపిణీ

**రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 25**

పద్మ మహిళా మండలి ఆధ్వర్యంలోరేణిగుంటలోని ఆర్.సి.యం పాఠశాలలో బుధవారం సాయంత్రం పేద విద్యార్థుల సౌకర్యార్థం ఈవినింగ్ స్టడీ సెంటర్ ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేణిగుంట సర్పంచ్ నగేషం చేతుల మీదుగా నోట్ బుక్స్, ప్యాడు, పెన్సిల్స్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మ మహిళా మండలి ప్రాజెక్ట్ ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ ప్రైవేట్ ట్యూషన్ కు వెళ్లలేని పేద విద్యార్థులకు మా వంతు సహాయంగా స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం స్టడీ సెంటర్లో ఇద్దరు టీచర్లు ఉచితంగా విద్యను బోధిస్తారని తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం తమ వంతు సహాయం చేసేందుకు ఎప్పుడు ముందుంటామని అన్నారు. సర్పంచ్ నగేషం మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఈవినింగ్ స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థి దశలోనే పిల్లలు క్రమ శిక్షణతోకూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. సుమశ్రీ లక్ష్మి, శ్రీను, ఉపాధ్యాయులు శౌరి, చిన్నయ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

## బంజారా కాలనీ ఇళ్లను రేగులరైస్ చేయండి - బాలాజీ నాయక్



**రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 25**

వెంకటాపురం పంచాయతీ పరిధిలో ఏర్పడిన బంజారా కాలనీలోని ఇళ్లను రేగులరైస్ చేసి మాకు బ్రతుకు నివ్వాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం బంజారా కాలనీ వాసులు బంజారా కాలనీ సంఘం అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీ నాయక్ నాయకత్వంలో కలెక్టర్ కు ఇళ్లను రేగులరైస్ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీ లో సర్వే నంబర్ 341/1, 2 మరియు 3 లో దాదాపు 150 కుటుంబాలు ఇల్లు నిర్మించుకొని ఉన్నామన్నారు. ప్రభుత్వ గ్రామపంచాయతీ వారు నుంచి మంజూరు చేసిన కరెంటును వినియోగించుకుంటూ కరెంట్ బిల్లు, ఇంటి పన్ను చెల్లించుకుంటూ కూలి నాలిచేసుకుంటూ బ్రతుకు జీవనం సాగిస్తున్నామని తెలిపారు. కావున మాపై దయవుంచి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 30 మరియు 225 రెగ్యులరేషన్ చేయవలసిగా కలెక్టర్ కు తెలిపామన్నారు. మా పై దయఉంచి మా ఇళ్లను, మమ్ములను ఆదుకోవాలని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో బి. నారాయణస్వామి నాయక్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి ని దర్శించుకున్న ఏపీ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్



**కాణిపాకం జూన్ 25 స్వర్ణ సాగరం**

గణనాధుని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వినయ్ చంద్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకట నారాయణ, ఏఈఓ లు రవీంద్రబాబు, ఎస్వి కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, ధనంజయ, సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి దద్దాల

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 25**




వైయస్ఆర్ సీపీ అధినేత,మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితుల గురించి మరియు చేపడుతున్న పార్టీ కార్యక్రమాల గురించి పలు కీలక విషయాలు జగన్ మోహన్ రెడ్డి కి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ వివరించారు.కష్టకాలంలో పార్టీ శ్రేణులకు అండగా నిలబడుతూ ,పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న దద్దాల నారాయణను జగన్ అభినందించి,కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లే బాధ్యత నీ మీద ఉందని,నీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం -ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి




**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 25**

సీఎం సహాయ నిధి పేదలకు వరమని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. కనిగిరి అమరావతి గ్రౌండ్లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం 29మంది లబ్ధిదారులుకు రు.35.23 లక్షల విలువైన చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థికంగా చితికపోయిన కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని ఆయన తెలిపారు.

## దివ్యాంగులచే విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 25**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండలానికి చెందిన చిత్తూరు జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు వాసాల శివకుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగుల శాఖ ఏడి వినోద్ ని పీడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మురళి, చిత్తూరు జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు వాసాల శివకుమార్ బుధవారం కలిశారు. చిత్తూ రు నందు విభిన్న ప్రతిభావంతుల హాస్టల్ నందు చదువుకుంటున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వడం జరిగినది. దివ్యాంగుల శాఖ ఏడి వినోద్ దివ్యాంగులకు అవసరమయ్యే సహాయ పరికరాలు తెప్పించడంలో గాని, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు ఇప్పించడంలో గాని తన వంతు కృషి చేస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. మురళి, చిత్తూరు జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు వాసాల శివకుమార్, పిడబ్ల్యుడి ఫెడరేషన్ సెక్రటరీ యాదమరి చిట్టిబాబు, విజయపురం మండలం అధ్యక్షుడు మణిరాజు పాల్గొనడం జరిగింది.

## రైతులకు నష్ట పరిహారం త్వరగా చెల్లించాలి



### ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 25**

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు త్వరగా నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.బుధవారం సియస్ పురం తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి సమావేశమయ్యారు.గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు త్వరగా నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కనిగిరి ఆర్డీఓ కేశ వర్ధన్ రెడ్డి అధికారులుకు ఆదేశించారు.

# మామిడి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశం

## రాష్ట్ర ఉద్యానవన శాఖ , పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు

## ప్రతి రాంపు వద్ద ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారుల నియామకం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



గంగాధర్ నెల్లూరు: (శ్రీరంగరాజపురం) జూన్ (25):

మామిడి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని గంగాధర నెల్లూరులోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ, గుడిపాల మండలంలో ఫుడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గుజ్జు పరిశ్రమ, చిత్తూరు అర్బన్ పరిధిలో శ్రీరామ్ ఫుడ్ గుజ్జు పరిశ్రమను పరిశీలించారు. అక్కడ రైతులకు, అధికారులకు, పలు సూచనలు జారీ చేశారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఆయా గుజ్జు పరిశ్రమల వద్ద రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూతోతాపురి రకం మామిడి చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గంగాధర్ నెల్లూరులోని జైన్ పరిశ్రమ వద్ద పత్రిక సమావేశంలో మాట్లాడుతూఈ రోజు స్టేట్ లెవల్ నుంచి రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు గారు రావడం జరిగింది. మామిడికాయలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఆన్లైన్ ద్వారా సంబంధించిన అధికారులుపరిశీలించుచున్నారు. మామిడికాయ కొనుగోలు ధరలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉన్నదని తెలిపారుఈరోజు జైన్ ఫ్యాక్టరీని చూస్తే యూనిట్ 1కి 600 మెట్రిక్ టన్నులు, యూనిట్ 2కి 600 మెట్రిక్ టన్నులు చూస్తున్నారు. సుమారుగా 200 ట్రాక్టర్స్ ప్రతిరోజు లోపలికి వెళ్లి రావడం జరుగుతుంది. రైతులకు టోకెన్ ఇచ్చి పంపిస్తున్నా%శీ%.

సుమారుగా జిల్లాలో చూస్తే 35% నుండి 40 శాతం హార్వెస్ట్ చేయడం జరుగుతోంది. ఈ నెల ఆఖరి కంతా 50 శాతం హార్వెస్ చేయడం జరుగుతోంది. మరియు జూలై మొదటి వారం తర్వాత 60% అయిన తర్వాత కొద్దిగా లోడ్లు తగ్గుతుందని, ఈ సంవత్సరం కొన్ని సమస్యలు తలెత్తడం జరిగింది, ఈ సమస్యలు అన్ని జిల్లాల్లో తలెత్తడం జరిగింది. మన జిల్లానే కాకుండా తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రతిచోట చూస్తే రెండు టన్నులు, మూడు టన్నులు వస్తే ఈసారి ఐదు టన్నులు రావడం వల్ల అది కాకుండా పాత టన్నులు కూడా ముందుకు సాగకపోగా పాత స్టాక్ కూడా అలాగే ఉంది, బంపర్ స్టాక్ వచ్చిందని కృష్ణగిరి, శ్రీనివాసపురం ప్రతి మార్కెట్లో ఈ సమస్యలు ఉన్నవి. కొనడం కోసం మనుషులు తక్కువ ఉన్నారు. అమ్మడం కోసం మనుషులు ఎక్కువమంది ఉన్నారని, డిమాండ్ సప్లై గ్యాప్ వల్ల ఈ సమస్యలు అన్ని ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని, ఆ మొత్తాలను రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు. ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి వినించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నామని, స్టాక్ నిల్వలకు అనుగుణంగా పంటలను తీసుకోచ్చే విషయంలో సమయపాలన పాటించాలన్నారు. వాళ్ళ ఆధార్ అకౌంట్ నెంబర్లు కూడా నమోదు చేస్తున్నా మన్నారు. 500 టన్నుల ఫ్యాక్టరీ కెపాసి ఉంటే ఈరోజు చూస్తే 1500 టన్నులు రావడం జరుగుతోంది. ఇక్కడ తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్ఐలు, సిఐలు, స్పెషల్ అధికారులు కూడా విజిట్ చేస్తూ కంట్రోల్ చేస్తున్నారు. టోకెన్ పద్ధతి విధానంను పక్కగా అమలు చేస్తున్నాం. ఇంకా ఒక పది రోజులు ఇలా ఉండొచ్చు తర్వాత అన్ని సమస్యలను తగ్గిపోతాయని జిల్లా కలెక్టర్ తెలిపారుతోతాపురి రకం మామిడి చిట్టచివరి కాయ అమ్మే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందిప్రభుత్వం అందించే 04 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దు తెలిపారు. మామిడి కాయ గుజ్జు పరిశ్రమలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్.



నాయుడుపేట స్వర్ణ సాగరం జూన్ 25.

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లో బుధవారం జరుగుతున్న పారిశుద్ధ్య పనులను నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పరిశీలించారు. ప్రతి నిత్యం ఉదయం 5 గంటలకే మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుధ్య కార్మికుల చేపడుతున్న పనులను పరిశీలించి, పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పట్టణ ప్రజలు పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలని కోరారు.తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి తమ ఇళ్ల వద్దకు వచ్చే పరిస్థితి కార్మికులకు అందించాలని సూచించారు. చెత్తాచెదారాలను డ్రైనేజీ కాలవల్లో వేయకూడదన్నారు.పట్టణ ప్రజలు అవగాహన లేకుండా డ్రైనేజీ కాలవల్లో చెత్తను వేయడం వల్ల మురుగునీరు పారే వీలు లేకుండా పోతుంది అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఆయన వెంట సచివాల సిబ్బంది పెంచల రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రైతుల పక్షాన.. బీసీవై పార్టీ తరపున పోరాటం ఉధృతం చేస్తాం..





## మామిడి రైతులకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయండి

## బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

గంగాధర నెల్లూరు : (శ్రీరంగరాజపురం): జూన్ ( 25):

రైతుల పక్షాన బిసివై పార్టీ వెన్నంటు నిలిచి, మామిడి రైతుకు గిట్టుబాటు అయ్యేంతవరకు పోరాటం చేయడానికి సిద్ధమని బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ తెలిపారు. బుధవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం, చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి జైన్ ఫ్యాక్టరీ వద్ద మామిడి రైతులతో కలిసి రామచంద్ర యాదవ్ రోడ్డుపై బైఠాయించి మామిడి రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులపై ఎంత మాత్రం సమంజసంగా లేదన్నారు. ఏదో మొక్కుబడిగా నాలుగు రూపాయలు సబ్సిడీ ఇస్తామని, పోతున్నారు ఫ్యాక్టరీ యజమానులు. అలాగని వారు ఇష్టానుసారంగా కాయలు కొని, డబ్బులు ఎప్పుడో ఒకసారి విడుదల చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. అలాంటప్పుడు మామిడి రైతులు ప్రతి ఏటా నష్టపోవాల్సిందేనా, ప్రభుత్వాలు దిగివచ్చి మామిడి రైతుల కష్టాలను గుర్తించి సహాయం చేయదా అని రైతులకు మద్దతుగా మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు మద్దతుగా ప్రభుత్వ అధికారులు స్పందనను బట్టి నిరసనలు చేపడుతామన్నారు. నిరసన కార్యక్రమాన్ని దాదాపు గంటపాటు రైతులతో పాటు కలిసి బైఠాయించారు. రైతులకు మద్దతుగా నినాదాలు చేపట్టారు. అనంతరం సిఐ సమంత విషయాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే ఫోన్ ద్వారా రామచంద్ర యాదవ్ కలెక్టర్ దృష్టికి మామిడి రైతుల సమస్యలను తీసుకెళ్లారు. తదనంతరం త్వరలో మామిడి రైతుల సమస్యలు పరిష్కరించుటకు అవకాశం ఉందని సర్ది చెప్పారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు.

# కన్నుల పండుగగా రామలింగేశ్వరుని తెప్పోత్సవం.





విడవలూరు, స్వర్ణ సాగరం జూన్ 25:

రామతీర్థం గ్రామంలో వెలసినటువంటి శ్రీ కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు స్వామి అమ్మవార్లకు తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యవహరించారు, ఈ సందర్భంగా స్వామివారి తెప్పోత్సవం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు, అనంతరం టిడిపి నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు,బెజవాడ వంశీకృష్ణారెడ్డి విచ్చేసిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

# రామలింగేశ్వరునికి సముద్ర స్థానం వేలాదిగా తరలివచ్చిన భక్తజనం.





విడవలూరు, స్వర్ణ సాగరం జూన్ 25:

మండలంలోని రామతీర్థం గ్రామంలో రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు తీర్థవాది సముద్రస్నానం సందర్భంగా రామతీర్థం సముద్ర తీరాన భక్తులు వేలాదిగా పాల్గొని సముద్ర స్థానాన్ని ఆచరించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది . ఈ సందర్భంగా రామతీర్థం గ్రామం ఒక్కసారిగా వేలాది భక్తులతో జనసంద్రంగా మారినది, విచ్చేసిన భక్తులకు భాషా ఫౌండేషన్ అధినేత వనమాల జనార్ధన్ 3000 మందికి రాగిజావ, వాటర్ ప్యాకెట్ లు అందజేశారు,ఈ సందర్భంగా సముద్ర స్థానాన్ని ఆచరించడానికి వివిధ రాష్ట్రాల నుండి వేలాది భక్తజనం పాల్గొన్నారు, పెన్నా ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఓజిలి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఆలయానికి వచ్చిన భక్తులకు పులిహోర వాటర్ ప్యాకెట్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగనీయకుండా విడవలూరు ఎస్సై పి.నరేష్ గట్టి పోలీస్ బందోబస్తు మరియు మత్స్యకర నాయకులు ఆవుల వాసు వారి సైన్యాన్ని ఏర్పాటు చేశారు.

# నేటినుంచి వృద్ధులు, వికలాంగులకు రేషన్ సరుకుల పంపిణీ



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 25

బంగారుపాళ్యం మండల పరిధిలోని 65 సంవత్సరములు పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు నేటి నుండి వారి ఇంటి వద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు గురువారం నుంచి వారి ఇంటి వద్దనే రేషన్ డీలర్లు కచ్చితంగా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని మండల రేషన్ డీలర్లను ఆదేశించారు.రేషన్ సరుకులు పంపిణీ విషయంలో డీలర్లు ఎవరైనా అలసత్వం వహించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

# ఘనంగా ఏ పి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం.



జంగారెడ్డిగూడెం స్వర్ణ సాగరం

జంగారెడ్డిగూడెం దీర్ఘకాలికంగా ప్రభుత్వం వద్ద పెండింగ్ లో వున్న జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల సమాఖ్య (ఎపిడబ్ల్యూ జె ఎఫ్ ) నిరంతరం పోరాటంసాగిస్తూనే వున్నమని ఎక్కడ తగ్గేదే లేదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు పేర్కొన్నారు.ఏలూరు జిల్లా ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం సాయి బాలాజీ టౌన్ షిప్ లోని మోహన న్యూట్రిషన్ సెంటర్ లోజరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసినఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజనేయులు పలు అంశాలుప్రస్తావించారు.జర్నలిస్ట్ లు ఎదుర్కొనే అనేక సమస్యలపై చర్చ జరిగింది.ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీ వర్కింగ్ జర్నలిస్ట్ లకు అక్రిటిడేషన్ల మంజూరు సీనియర్ లకు పెన్షన్లు తదితర కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన కోరారు.ఈనెల తొమ్మిదో తేదీన తహసీల్దార్, ఆర్ డి ఓ కార్యాలయాల వద్ద డిమాండ్స్ డే కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఫెడరేషన్ మొదటి నుంచీజర్నలిస్ట్ ల సంక్షేమాన్నికాంక్షించి పోరుబాట పట్టినట్టు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగాసదుపాయాలు పొందాలిప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగా జర్నలిస్ట్ లు కూడా ఇన్సూరెన్స్పొందాలని తమ వాటా ప్రీ మియం చెల్లించి కవరేజ్ పొందాలని చూచించారు.అలాగే లేబర్ యాక్ట్ ప్రకారం రూ 22/– వార్షిక మొత్తం కట్టి ఈ ఎస్ ఐ సహా కార్మికులకు ఇచ్చే ప్రయోజనాలు పొందవచ్చున న్నారు కర్నూల్ లో యూనియన్ నాయకులు అదే విధంగా సభ్యత్వం ఐ దేళ్లకు తీసుకున్నారని తెలిపారు.అలాగే మూలనిధి ఏర్పాటు ద్వారా ఇబ్బందుల్లో వున్న సభ్యులకు ఆదు కోవాలని కోరారు.కూటమి ప్రభుత్వం హామీ లు నెరవేర్చాలిగతం లో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు జర్నలిస్ట్ ల కోసం అనేక కార్యక్రమాలు ప్రకటించిననేపథ్యంవుందని రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర రావు అన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల్లో గ్రామీణ పాత్రికేయులకు మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తాం మని పేర్కొన్నారన్నారు.అక్రిటిడేషన్ లు పని చేసే వారందరికీ

వివక్ష లేకుండా ఇస్తామాన్నారని గుర్తుచేశారు. వాటిని అమలు చెయ్యాలని కోరారు,కలపాల శ్రీనివాసరావు కి ఘన సత్కారం ఏలూరుజిల్లా జాయింట్ సెక్రటరీ కలపాల శ్రీనివాసరావు ను ఈ సందర్భంగా జిల్లా నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు చేతుల మీదుగా సాలువా తో సత్కరించారు జిల్లా కమిటీ సమావేశం విజయవంతం కావడానికి విశేషంగా శ్రీనివాసరావు కృషి చేశారని ఆయన్ని అభినందించారు.సెక్రటరీ ఫేడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ కె జబీర్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో సీనియర్ జర్నలిస్ట్ కె బాల సౌరి, చింతలపూడి నియోజకవర్గం ఫెడరేషన్ అధ్యక్షుడు కె చిన్నారావు, కార్యదర్శి గొల్లమందల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యాయక్షుడు కె. కిరణ్ రవి, జాయింట్ సెక్రటరీ కలపాల శ్రీనివాస్,డివిజన్ ప్రెసిడెంట్ పి ఎన్ వి రామారావు, బి. ప్రసాద్ రాజు, కిషోర్, నక్కా శ్రీను,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## కూలీకి మొదటిసారి నెగిటివిటీ వచ్చింది

సూపర్ స్టార్ రజనీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలయికలో రూపొందుతున్న కూలీకి ఎంత హైప్ ఉందో చెప్పనక్కర్లేదు. పూర్తి స్థాయి టీజర్ రాకముందే అంచనాలు ఎక్కడికో వెళ్లిపోయాయి. నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ పాత్రలు ఓ రేంజ్ లో ఊరిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం గురించి తెలిసిందే. ఇంత భీభత్సమైన బజ్ ఉన్న టైంలో కూలీకి మొదటిసారి నెగటివిటీ కనిపిస్తోంది. హిందీ టైటిల్ ని మజ్దూర్ గా నిర్ణయించడం ఈ ప్రతికూలతకు కారణం. ఎప్పుడో యాభై అరవై సంవత్సరాల క్రితం దిలీప్ కుమార్ లాంటి సీనియర్లు వాడుకున్న అవుట్ డేటెడ్ పేరని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూలీలో ఉన్న పవర్ ఫుల్ సౌండింగ్ మజ్దూర్ లో లేదు. అయితే దీనికి తెరవెనుక కారణాలు ఉన్నాయట. అమితాబ్ బచ్చన్ నటించిన ఎవర్ గ్రీన్ క్లాసిక్ కూలీ 1981లో వచ్చింది. దీని షూటింగ్ లోనే బిగ్ బి తీవ్రంగా గాయపడటం, దేశవ్యాప్తంగా జనాలు పూజలు ప్రార్ధనలు చేయడం అప్పట్లో సంచలనం. దానికి తగ్గట్టే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. టైటిల్ హక్కులు నిర్మాత తన వద్దే అట్టిపెట్టుకున్నారని ముంబై రిపోర్ట్. తర్వాత గోవిందా కూలి నెంబర్ 1, వరుణ్ ధావన్ కూలి నెంబర్ 1 వచ్చాయి కానీ వట్టి కూలీగా హిందీలో సినిమాలు రాలేదు. తెలుగులో యాక్షన్ కింగ్ అర్జున్, రియల్ స్టార్ శ్రీహరి వేర్వేరుగా చేశారు. సో కాపీ రైట్స్ సమస్య వల్లే కూలిని మజ్దూర్ గా మార్చాల్సి వచ్చిందని ఇన్ సైడ్ టాక్. రీజన్స్ ఏమైనా పాజిటివ్ హైప్ మీద ఈ మార్పు ప్రభావం చూపించేలా ఉంది. అసలే ఆగస్ట్ 14 జూనియర్ ఎన్టీఆర్ – హృతిక్ రోషన్ వార్ 2 విడుదలవుతోంది. దాన్ని తట్టుకుని ఉత్తరాది రాష్ట్రాల్లో థియేటర్లను సంపాదించడం కూలికి పెద్ద టాస్క్. అలాంటిది ఈ టైంలో టైటిల్ ఛేంజ్ చేయడం పట్ల మూవీ లవర్స్ అసంతృప్తి ఎక్స్ వేదికగా కనిపిస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా తన స్టైల్ లో కనక లోకేష్ కనగరాజ్ మెప్పిస్తే మాత్రం వసూళ్ల సునామి ఖాయం. ట్రైలర్ వచ్చాక కొంత క్లారిటీ వస్తుంది. అప్పటిదాకా ఎదురు చూడాల్సిందే.

## హార్దిక్ పాండ్యాతో రిలేషన్‌పై పెదవి విప్పిన ఈశా గుప్తా..!



క్రికెటర్ హార్దిక్ పాండ్యాతో రిలేషన్‌పై బాలీవుడ్ నటి ఈషా గుప్తా క్లారిటీ ఇచ్చింది. ఇద్దరూ ప్రేమలో ఉన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా సిద్ధార్థ్ కన్నన్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈషా గుప్తా తన వ్యక్తిగత జీవితంపై మాట్లాడుతూ స్పష్టతనిచ్చింది. కొంతకాలం ఇద్దరం మాట్లాడుకున్నామని.. కానీ, డేటింగ్ చేస్తున్నట్లు అనుకోలేదని చెప్పింది. కొద్దినెలల పాటు మధ్య మాటలు సాగాయని.. బహుశా ఇది జరుగుతుందేమో, జరగదేమో అన్న దశలో ఉండేవాళ్లమని.. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయిందని చెప్పారు. దాన్ని డేటింగ్ చెప్పలేమని.. ఒకట్రెండు సార్లు కలిశామని.. ముందే చెప్పినట్లుగా.. కొన్ని నెలల పాటు మాట్లాడుకున్నామని.. ఆ తర్వాత అది ఆగిపోయిందని వివరించారు. నిజంగానే వారిద్దరి మధ్య సంబంధం ఏర్పడే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఈశా స్పందిస్తూ.. బహుశా జరిగి ఉండేదేమోనని.. అనుకున్నంత వేగంగా విషయాలు ముందుకు సాగలేదని చెప్పారు.



## రూ.100 కోట్ల క్లబ్‌లో శేఖర్ కమ్ముల 'కుబేర'

విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన కుబేర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఇప్పటికే రూ.80 కోట్లు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. స్టార్ హీరో ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించగా.. ఏషియన్ అధినేత సునీల్ నారంగ్ ఈ సినిమాను నిర్మించాడు. విడుదలైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్ల మార్క్ దాటిన ఈ చిత్రం 5 రోజుల్లో రూ.100 కోట్ల మార్క్‌ను అందుకుంది. ఈ సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సముద్ర గర్భంలో నిక్షిప్తమై ఉన్న లక్షల కోట్ల ఖరీదు చేసే ఆయిల్ నిక్షేపాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త నీరజ్(జిమ్ సర్ఫ్) కన్ను పడుతుంది. ప్రభుత్వాన్ని కొని అయినా సరే.. ఆ అయిల్ నిక్షేపాన్ని సొంతం చేసుకోవాలని ప్రయాత్నాలు మొదలుపెడతాడు నీరజ్. ప్రభుత్వ పెద్దలను లక్ష కోట్లు ఎర వేయడంతో.. వాళ్లు నీరజ్‌కు సముద్రాన్ని రాసిస్తారు. ఆ లక్షకోట్ల నల్ల ధనం ప్రభుత్వ పెద్దలకు చేరాలంటే ముందు అది వైట్ మనీగా మారాలి. అలా మార్చగల ఒకేఒక్క వ్యక్తి సీబీఐ ఆఫీసర్ దీపక్(అక్కినేని నాగార్జున). కొందరి కుట్రల వల్ల అన్యాయంగా జైలు శిక్ష అనుభవిస్తున్న దీపక్‌ను ఈ విషయంలో సాయం కోరతాడు నీరజ్. జైలు నుంచి విడిపించడమే కాక, కావాల్సినంత డబ్బు కూడా ఇస్తామనడంతో.. స్వతహాగా నిజాయితీ పరుడైన దీపక్.. కుటుంబం కోసం నీరజ్‌తో తప్పక చేయి కలుపుతాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో నాలుగు బినామీ ఖాతాలలో లక్ష కోట్లు బదిలీ చేయాలని ప్లాన్ చేస్తారు. దాని కోసం నలుగురు బెగ్గర్లను సెలక్ట్ చేస్తారు. వారిలో దేవ(ధనుష్) ఒకడు. మరి దీపక్ ప్లాన్ వర్కవుట్ అయిందా? అసలు ఈ కథలో దేవా పాత్ర ఏంటి? దేవాకూ, దీపక్‌కూ మధ్య సంబంధం ఏంటి? పారిశ్రామిక వేత్త నీరజ్ ప్రయత్నం సఫలమైందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



## చిరు-నాగ్‌తో మల్టీస్టారర్.. ఇలా మిస్ అయింది!

టాలీవుడ్ సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున ఎంత మంచి స్నేహితులో అందరికి తెలిసిందే. ఇరు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పండుగ సమయంలో లేదా ఏదైనా శుభకార్యం జరిగితే ఫ్యామిలీతో కలిసి హాజరవుతుంటారు. కెరీర్ పరంగానే కాకుండా వ్యాపార పరంగానూ ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. అంతా క్లోజ్‌గా ఉండే ఈ ఇద్దరు..ఇప్పటి వరకు కలిసి నటించకపోవడం గమనార్హం. వీరిద్దరి కలయికలో ఓ సినిమా వస్తే బాగుటుందని అటు అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు ఇటు మెగా అభిమానులు కూడా కోరుకుంటున్నారు. అయితే గతంలోనే వీరిద్దరు కలిసి ఓ సినిమా చేయాల్సింది. కానీ చివరి నిమిషంలో అది ఆగిపోయిందట. ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ..చిరు, నాగ్‌లతో ఓ సినిమా ప్లాన్ చేశాడట. వీరిద్దరికి ఉన్న స్టార్ ఇమేజ్ దృష్ట్యా.. భారీ బడ్జెట్‌తో సినిమాను తీయాలని భావించాడట. అయితే దానికి తగ్గట్టుగా కథ సెట్ కాకపోవడంతో అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత కూడా పలువురు దర్శకుడు వీరిద్దరితో సినిమా చేసేందుకు ప్లాన్ చేశారు.అయితే సరైన కథ దొరకపోవడంతో చిరంజీవి, నాగార్జున ఇప్పటివరకు కలిసి నటించలేదు. ఆ మధ్య అనిల్ రావిపూడి కూడా వీరిద్దరితో కలిసి సినిమా చేస్తాడనే రూమర్ వినిపించింది. చిరంజీవితో తీయబోయే సినిమాలో నాగార్జున కూడా నటిస్తాడని వార్తలు వచ్చాయి. కానీ అదంతా ఒట్టి పుకారే అని తేలిపోయింది. సరైన కథ రావాలే కానీ కలిసి నటించడానికి తాము రెడీ అని చిరు, నాగ్ ఎప్పటి నుంచో చెబుతున్నారు. కానీ మన దర్శక-రచయితలే వారిని మెప్పించే కథలను సిద్ధం చేయడం లేదు. మరి వారిద్దరు మెచ్చే కథ ఏ దర్శకుడు తీసుకొస్తాడో..అసలు చిరు-నాగ్ కాంబినేషన్‌లో సినిమా వస్తుందో రాదో చూడాలి.

## మరో ఓటీటీలో పెళ్లి కాని ప్రసాద్



సప్తగిరి, ప్రియాంకశర్మ జంటగా నటించిన చిత్రం పెళ్లికాని ప్రసాద్. ఈ ఏడాది మార్చి 21న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఓటీటీలో సందడి చేస్తోంది. ఈ సినిమాకు అభిలాష్‌రెడ్డి గోపిడి దర్శకత్వం వహించారు. ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పటికే ఓటీటీలో అందుబాటులో ఉన్న ఈ చిత్రం.. ఈ రోజు నుంచి మరో ఓటీటీకి వచ్చేసింది. తాజాగా అమెజాన్ ప్రైమ్‌లోనూ అందుబాటులోకి వచ్చింది. ఇంకెందుకు ఆలస్యం పెళ్లి కాని ప్రసాద్ సినిమాను చూసి ఓటీటీలో ఎంజాయ్ చేయండి. ఈ మూవీని కె.వై.బాబు, భానుప్రకాశ్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల సంయుక్తంగా నిర్మించారు. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులకు వినోదం అందించనుంది.

'పెళ్లికాని ప్రసాద్' కథేంటంటే..?

ప్రసాద్(సప్తగిరి) కి 38 ఏళ్లు. మలేషియాలో మంచి ఉద్యోగం.. భారీ జీతం. అయినా ఆయనకి పెళ్లి కాదు. దానికి ఒక కారణం వాళ్ళ నాన్నే(మురళీధర్). రెండు కోట్ల కట్నం ఇచ్చే అమ్మాయినే చేసుకోవాలని కండిషన్ పెడతాడు. చివరకు ఓ సంబంధం సెట్ అయి ప్రసాద్ ఇండియాకు తిరిగి వస్తాడు. అయితే ఆ సంబంధం క్యాన్సిల్ అవుతుంది. కట్ చేస్తే... ప్రియా(ప్రియాంక శర్మ) ఎప్పటికైనా పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ కావాలనుకుంటుంది. ఆమెతోపాటు అమ్మ నాన్న లను, బామ్మను కూడా విదేశాలకు తీసుకెళ్లాలనుకుంటుంది. ప్రియ ఫ్యామిలీ మొత్తం ఓ ఎన్నారై సంబంధం కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రసాద్ గురించి తెలిసి.. ఫ్యామిలీ మొత్తం డ్రాప్ చేసి పెళ్లి చేయిస్తారు. పెళ్లి తర్వాత ప్రసాద్ ఇండియాలోనే ఉండాలనుకుంటాడు. ఈ విషయం ప్రియకి తెలిసిన తర్వాత ఏం జరిగింది? అసలు ప్రసాద్ పెళ్లి తరువాత ఇండియాలోనే ఎందుకు ఉండాలనుకున్నాడు? పెళ్లి తర్వాత ప్రసాద్‌కి ఎదురైన సమస్యలు ఏంటి? విదేశాలకు వెళ్లాలనుకున్న ప్రియ ఫ్యామిలీ కోరిక నెరవేరిందా? లేదా? అనేదే తెలియాలంటే సినిమా చూడాల్సిందే.